www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:33, బుధవారం, 22.11.2023



# మీటర్లు పెట్టనందుకే.. తెలంగాణకు డబ్బులు కట్..

- హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి వివాస్పద వ్యాఖ్యలు
- కేంద్ర మంత్రి కామెంట్స్‌పై రేగుతున్న దుమారం
- రూ.25 వేల కోట్లు పెండింగ్‌పెట్టారు..
- సూర్యాపేట ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్‌ఫైర్
- నిర్మలా సీతారామన్‌పై సంచలన కామెంట్స్..

"

తెలంగాణలో ఎన్నికల ప్రచారం తారా స్థాయికి చేరింది. బీఆర్ఎస్ తరపున కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ప్రచారం చేస్తుండగా.. కాంగ్రెస్, బీజేపీ తరపున జాతీయ నేతలు రంగంలోకి దిగారు. ఊరూరూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మోటర్లకు మీటర్లు పెట్టనందుకే తెలంగాణకు నిధులు తగ్గించామన్నారు. ఈ అంశంపై తీవ్ర దుమారం రేగుతోంది. హైదరాబాద్‌లోని వెంగల్ రావు నగర్ లోని ముగ్ధ బాంకెట్ హాల్ లో నిర్వహించిన మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నిర్మలా సీతారామన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మోటర్లకు మీటర్లు పెట్టేందుకు నిరాకరించడంపై స్పందించారు. ఆ విషయం నిజమేనని.. అందుకే కేంద్రం నుంచి రావాల్సిన సొమ్మును తెలంగాణకు ఇవ్వలేదని అన్నారు. మిగతా రాష్ట్రాలు బోర్లకు మీటర్లు ఫిక్స్ చేసి తమకు కేంద్రం నుంచి రావాల్సిన డబ్బులను తీసుకున్నారని తెలిపారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ వ్యాఖ్యలపై సీఎం కేసీఆర్ తీవ్రంగా స్పందించారు. సూర్యాపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న ఆయన కేంద్రంపై విరుచుకుపడ్డారు. మనం మోటర్లకు మీటర్లు పెట్టబోమని చెప్పినందుకు.. రాష్ట్రానికి రావాల్సిన రూ. 25వేల కోట్లు ఇవ్వలేదని అన్నారు. నిర్మల సీతారామన్ సిగ్గులేకుండా..నోట్లో మన్నుపోశామని చెబుతోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు కేసీఆర్.

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

''బీజేపీకి ఓటేస్తే మోరిలో పారేసినట్టే. అందుకే జగదీశ్ రెడ్డికి ఓటేయండి. తెలంగాణ సంగతి మాకు తెలుసు. రైతులకు మేము ఉచిత కరెంట్ ఇస్తున్నాం. ప్రతి బావికి, మోటార్‌కు మీటర్ పెట్టాలని మోదీ చెప్పాడు. సచ్చినా సరే మీటర్ పెట్టబోనని చెప్పిన. మేం ఇప్పుడిప్పుడే బాగు పడుతున్నాం.. మీటర్లు పెట్టబోమని చెప్పిన. మనం మీటర్లు పెట్టనందుకు ఏం చేసింద్రో తెలుసా. రూ.25 వేల కోట్లు కట్ చేశారు. ఇవాళ నిర్మలా సీతారామన్ చెప్పింద్రు సిగ్గు లేకుండా హైదరాబాద్‌లో మాట్లాతూ.. అన్ని రాష్ట్రాలు మీటర్లు పెట్టాయి. తెలంగాణ

..మిగతా 2 లో



# వనపర్తికి నిరంజన్ రెడ్డి చెడ్డపేరు తెచ్చిండు..

- లాల్చీ వేసుకున్నోడు లాల్‌బహదూర్‌శాస్త్రి అయితడా?
- పంచెకట్టుకున్నంత మాత్రానా.. నిరంజన్‌రెడ్డి వైఎస్సార్‌కారు..
- వనపర్తి 'కాంగ్రెస్‌విజయభేరి' సభలో టీపీసీసీ చీఫ్‌రేవంత్ రెడ్డి
- నాగం జనార్దన్‌రెడ్డి , మర్రి జనార్దన్‌రెడ్డి ని తరిమికొట్టండి..
- రేవంత్‌రెడ్డి పిలుపు


**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అభివృద్ధిలో ముందుండాల్సిన వనపర్తికి నిరంజన్ రెడ్డి చెడ్డపేరు తెచ్చారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శించారు. మంగళవారం వనపర్తి నియోజకవర్గంలో జరిగిన విజయభేరి జనసభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. వనపర్తి ఎమ్మెల్యే అంటే అత్యంత అవినీతిపరుడనే ముద్ర పడింది..నిరంజన్ రెడ్డి గుడి మాన్యాలనూ మింగిండు అని రాష్ట్రమంతా కోడై కూస్తోంద న్నారు రేవంత్ రెడ్డి. నాడు ఉద్యమ సమయంలో నిరంజన్ రెడ్డి ఏముంది... ఇప్పుడు వందలాది ఎకరాలు వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ వేల ఎకరాల్లో ఫామ్ హౌసులు కట్టుకుంటే వారి శిష్యుడు నిరంజన్ రెడ్డి వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకుండు అని విమర్శించారు. "పంచె కట్టుకుని నిరంజన్ రెడ్డి తనకు తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అనుకుంటుండు..లాల్చీ వేసుకున్న ప్రతీ వాడు లాల్ బహదూర్ శాస్త్రి కాదు.. పంచె కట్టిన ప్రతీవాడు వైఎస్

..మిగతా 2 లో

# రాష్ట్రంలో మోడీ షెడ్యూల్ ఖరారు

- ఈ నెల 25న మహేశ్వరం, కామారెడ్డిలో ప్రచారం
- 26న తూఫ్రాన్, నిర్మల్ లోనూ గడప గడపకు ..
- 27న మహబూబాబాద్, కరీంనగర్ లో ప్రచారం
- అదేరోజు హైదరాబాద్ లో రోడ్ షో



..మిగతా 2 లో



# రాష్ట్రంలో మరోసారి ఐటీ దాడులు

- కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఇంట్లో సోదాలు
- ఆసిఫాబాద్ జిల్లాలో వ్యాపారస్థుల ఇళ్లల్లో ఐటీ దాడులు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో మరోమారు ఐటీ దాడులు కలకలం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా ప్రధాన పార్టీల అభ్యర్థులపై ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మరీ ముఖ్యంగా కాంగ్రెస్ అభ్యర్థులపై దాడులు జరుగుతున్నాయి. ఇటీవలే పొంగులేటి శ్రీనివాస్ ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇక తాజాగా చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి ఇల్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి హైదరాబాద్‌లోని సోమాజిగూడ, మంచిర్యాలలోని ఆయన నివాసాల్లో అధికారులు తనిఖీలు జరిపారు. బేగంపేటలోని వివేక్ కార్యాలయంలోనూ సోదాలు చేశారు. అయితే సోమాజిగూడలోని వివేక్ వెంకటస్వామి ఇంట్లో ఐటీ సోదాలు ముగిశాయి. వివేక్ ఇంట్లో ఐటీ అధికారులు నాలుగున్నర గంటల పాటు సోదాలు

..మిగతా 2 లో

# అందుకే బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చా..

## ఈటల రాజేందర్ ఆసక్తికర కామెంట్స్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చేందుకు దారితీసిన పరిస్థితులపై బీజేపీ నేత ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్.. తనను లెఫ్ట్ హ్యాండ్ అన్నారు.. రైట్ హ్యాండ్ అన్నారు. తీరా సొంతవాళ్లకు అడ్డొస్తున్నానని పార్టీ నుంచి తరిమేశారని చెప్పారు. తాను ఎవరికీ అడ్డుకాదని చెప్పినా.. తనను పార్టీ నుంచి బయటకు పంపారని అన్నారు. వార్డుమెంబర్‌గా గెలవలేనని బీఆర్ఎస్ పెద్దలు హేళన చేశారని అన్నారు. రోషంతో రాజీనామా చేసి బయటికి వచ్చి గెలిచి చూపించానన్నారు. తద్వారా



..మిగతా 2 లో



# మధిర ప్రజలను బీఆర్ఎస్ నేతలు కొనలేరు

- ఎంతమంది వచ్చినా నన్ను ఓడించలేరు
- సీఎల్పీ నేత, కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్క

**విశాలభారతి,ఖమ్మం:**

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం బాణాపురంలో సీఎల్పీ నేత, కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కాంగ్రెస్ కావాలా..? కరెంటు కావాలా అని మాట్లాడుతున్నారని.. కాంగ్రెస్ ఉండబట్టే కరెంట్ ఉందని పేర్కొన్నారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి అలాంటి మాటలు మాత్రం సరికాదని.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇల్లు లేని వారికి ఇల్లు ఇవ్వడం, అట్టడుగు స్థాయిలో ఉన్న వారిని పైకి తీసుకురావడమే అని తెలిపారు. గజ్వేల్ వదిలి కామారెడ్డికి పోయిన కేసీఆర్ ఓడిపోవడం ఖాయమన్నారు. 70కి పైగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తారని.. మధిర ప్రజలను

..మిగతా 2 లో



# ఏళ్లలో 1,60,083 ఉద్యోగాలు భర్తీ చేశాం

- జనాభా పరంగా చూస్తే తెలంగాణదే అగ్రస్థానం
- ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వివరాలతో కూడిన వెబ్‌సైట్ను ప్రారంభం
- మంత్రి కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వివరాలతో కూడిన వెబ్ సైట్ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. యువతతో సోమవారం జరిగిన సమావేశం అనంతరం ఆ వివరాలన్నింటితో కూడిన వెబ్సైట్ను ఆయన ప్రారంభించారు. https://telanganajobstats.in/ వెబ్సైట్లో వివరాలు పొందుపరిచారు. ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాలతో పాటు, అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయడం, విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాల శిక్షణ కోసం మరిన్ని స్టడీ సర్కిళ్లు ఏర్పాటు

..మిగతా 2 లో

# కేసీఆర్ సర్కార్ అవినీతిపై విచారణ జరిపిస్తాం

- అదనపు అప్పు ఇవ్వాలంటే కండీషన్స్ పాటించాలి
- మిగతా రాష్ట్రాలు కండీషన్స్ అప్లై లోన్లు..
- భవిష్యత్ తరాలపై భారం మోపేలా బీఆర్ఎస్ పాలన
- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఫైర్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మోటార్లకు మీటర్లు పెట్టనందుకే.. తెలంగాణకు అదనపు రుణానికి అనుమతి ఇవ్వలేదని, అదనపు రుణం ఇవ్వాలంటే కొన్ని కండీషన్స్ పాటించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కండీషన్స్ పాటించకుండా అదనంగా అప్పు తెలంగాణకు ఇవ్వడం ఎలా వీలవుతుందని ఆమె ప్రశ్నించారు. మిగతా రాష్ట్రాలు కండీషన్స్ పాటించి అదనపు రుణాలు తీసుకున్నాయని ఆమె వెల్లడించారు. సోమాజిగూడ్ బీజేపీ మీడియా సెంటర్ లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ అవశ్యకతకు సంబంధించిన నీళ్లు, నిధులు నియామకాలు ఇప్పటి వరకు అమలు కాలేదని ఆమె బీఆర్ఎస్ పై విమర్శలు చేశారు. పెట్టుబడులకు అనుకూలంగా రాజధానిగా ఉన్న రాష్ట్రం నేడు లోటు బడ్జెట్ లో ఉందని ఆమె మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత అధ్వాన్నంగా ఉందని ఫైరయ్యారు. పిల్లర్లు కుంగిపోవడం మామూలు విషయం కాదని ఆమె ధ్వజమెత్తారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేశారని, తాటికొండ రాజయ్యను ఉపముఖ్యమంత్రిని చేసి ఆరు నెలల్లోనే తొలగించారని పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తీసుకువచ్చిన మతపరమైన రిజర్వేషన్లను తొలగిస్తామని ఆమె హామీ స్పష్టంచేశారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. అయితే రాజ్యాంగం ప్రకారం ఇప్పుడు ఎస్సీ వర్గీకరణకు ఆర్డినెన్స్ తీసుకురావడం

..మిగతా 2 లో

## కేసీఆర్ సర్కార్ అవినీతిపై విచారణ జరిపిస్తాం

మొదటిపేజీ తరువాయి

సాధ్యం కాదని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది జనవరి 22న అయోధ్య దర్శనానికి తెలంగాణ వృద్ధులను ఉచితంగా తీసుకెళ్తామన్నారు. సీఎం కేసీఆర్.. ప్రధాన మంత్రి కావాలనే ప్రాంతీయ పార్టీని జాతీయ పార్టీగా మార్చారని పేర్కొన్నారు.

## మీటర్లు పెట్టనందుకే.. తెలంగాణకు డబ్బులు కట్..

మొదటిపేజీ తరువాయి

పెట్టలేదు.. అందుకే రూ. 25 వేల కోట్లు కట్ చేసి నోట్లో మన్నుపోశామని అంటోంది. కేంద్ర ప్రభుత్వం 157 మెడికల్ కాలేజీలు పెట్టింది . కానీ నేను 100 ఉత్తరాలు రాసినా.. తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదు. నవోదయ పాఠశాలలు ఇవ్వలేదు. మనకు స్కూళ్లు, కాలేజీలు ఇవ్వని.. బీజేపీకి ఓట్లు ఎందుకు వేయాలి. అందుకే బీజేపీకి వేస్తే మోరిలో వేసినట్లే. జగదీశ్ రెడ్డికి ఓటు వేస్తే మెజార్టీ పెరుగుతుంది. పనులు వేగంగా పూర్తవుతాయి. "అని సీఎం కేసీఆర్ అన్నారు.

కాగా, తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి ఇంకొన్ని రోజులే సమయముంది. నవంబరు 28న ప్రచార పర్వానికి తెరపడనుంది. అందువల్ల అన్ని పార్టీలూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరాంలో ఎన్నికలు ఇప్పటికే పూర్తవడంతో.. కాంగ్రెస్, బీజేపీలు రాజస్థాన్‌తో పాటు తెలంగాణ పైనా స్పెషల్ ఫోకస్ పెట్టాయి. నవంబరు 30న తెలంగాణలో పోలింగ్ జరుగుతుంది. డిసెంబరు 3న మిగతా నాలుగు రాష్ట్రాలతో పాటు తెలంగాణలోనూ కౌంటింగ్ జరుగుతుంది. అదే రోజు ఫలితాలను ప్రకటిస్తారు.

## రాష్ట్రంలో మరోసారి ఐటీ దాడులు

మొదటిపేజీ తరువాయి

చేశారు. బ్యాంక్ ఖాతాలో రెండ్రోజుల క్రితం చేసిన నగదు బదిలీకి సంబంధించిన పత్రాలు పరిశీలించినట్లు తెలుస్తోంది.

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్నగర్లో ఏకకాలంలో వ్యాపారస్థుల ఇళ్లల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీలకు అనుబంధంగా ఉన్నటువంటి వ్యాపారుల ఇళ్లల్లో ఉదయం 6 గంటల నుంచి ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. సుమారుగా 8 గంటల సమయం గడిచిపోయింది. అయినప్పటికీ ఇప్పటికీ ఏ విషయం అనేది కొలిక్కి రాలేదు. ఐటీ సోదాలలో ఇప్పటివరకు ఏమేమి దొరికినాయో అంచనా వేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఐటీ అధికారులు జిల్లాకు సుమారుగా 20 వాహనాలలో వచ్చినట్టు సమాచారం. ఐటీ అధికారులు చేస్తున్న దాడులతో ఆసిఫాబాద్ జిల్లాలోని బడా వ్యాపారస్థులు, కాంట్రాక్టర్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో ఐటీ అధికారులు దాడులు నిర్వహించారు. మంగళవారం జమ్మికుంటకు చెందిన ఆదిత్య కాటన్ ఇండస్ట్రీస్‌తో పాటు మరో కాటన్ మిల్లు యజమానులు ముక్క నారాయణ, ముక్క శివన్న ఇళ్లల్లో సోదాలు చేశారు. అన్నిక్షుణ్ణంగా పరిశీలించారు. ఐటీ అధికారులు స్థానిక పోలీసు బందోబస్తుతో ఈ తనిఖీలు చేపట్టారు. ఐటీ సోదాలు చేస్తున్నారనే సమాచారం రావటంతో వ్యాపారులు ఆందోళనకు గురయ్యారు. సుమారు మూడు గంటల పాటు ఈ తనిఖీలు చేసినట్లు తెలిసింది. మరోవైపు కాంగ్రెస్ నేతలపై ఐటీ సోదాలను పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. తమ పార్టీ నాయకుల ఇళ్లపై ఆదాయపన్ను శాఖ తనిఖీలు దేనికి సంకేతమని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల ఇండ్లపై ఐటీ సోదాలు ఎందుకు జరగడం లేదు? అని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సునామీ రాబోతోందని స్పష్టమైందని.. ఆ సునామీని ఆపడానికి చేస్తున్న కుతంత్రమే ఇది అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటీవల పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఐటీ దాడులపై సంచలన వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోనే ఐటీ అధికారులు తనిఖీ చేసేందుకు ఆయన నివాసానికి వెళ్లడం గమనార్హం.ఈ నెల 9వ తేదీన ఖమ్మం జిల్లాలో మాజీ ఎంపీ, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఐటీ అధికారులు తనిఖీలు చేశారు. ఎనిమిది వాహనాల్లో వచ్చిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు.. మూకుమ్మడిగా ఇంట్లోకి ప్రవేశించి పొంగులేటితో సహా కుటుంబ సభ్యుల సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నందగిరిహిల్స్‌లో ఉన్న పొంగులేటి నివాసం, రాఘవ కన్‌స్ట్రక్షన్‌లోనూ ఐటీ అధికారులు సోదాలు చేశారు. ఆరోజున నామినేషన్ వేసేందుకు పొంగులేటి సిద్ధమవుతున్న నేపథ్యంలో ఐటీ దాడులు జరగడం చర్చనీయాంశమైంది.

## అందుకే బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చా..

మొదటిపేజీ తరువాయి

తాను ఎవరిని ఫొటోతో గెలిచానని చూపించానని మెదక్ ఎన్నికల ప్రచారంలో ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి హుజూరాబాద్ ఉప ఎన్నికలో బీజేపీ టికెట్‌పై ఈటల రాజేందర్ పోటీ చేసి గెలుపొందడం తెలిసిందే. ఈ ఎన్నికల్లో హుజూరాబాద్‌తో పాటు గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్‌పై ఈటల రాజేందర్ పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చేందుకు దారితీసిన పరిస్థితులపై ఈటల చేసిన తాజా వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబరు 30న పోలింగ్ నిర్వహించి, డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## రాష్ట్రంలో మోడీ టూర్ షెడ్యూల్ ఖరారు

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

ప్రధాని మోడీ తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఫిక్స్ అయింది. ఈనెల 25, 26, 27 తేదీల్లో ఆయన ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ నెల ఈనెల 25న మహేశ్వరం, కామారెడ్డి సభల్లో ఆయన పాల్గొంటారు. 26న తుఫ్రాన్, నిర్మల్ సభలకు ప్రధాని హాజరవుతారు. 27న మహబూబ్ బాద్, కరీంనగర్ సభల్లో పాల్గొననున్నారు. అనంతరం అదేరోజు సాయంత్రం హైదరాబాద్ లో నిర్వహించే రోడ్ షోకు ఆయన హాజరవుతారు. కాగా రూట్ మ్యాప్ ను సిద్ధం చేయాల్సి ఉంది.

**నేడు రాష్ట్రానికి హిమంత, ఇతర జాతీయ నేతలు**

అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ బుధవారం ప్రచారం నిర్వహించనున్నారు. చార్మినార్, మలక్‌పేట సెగ్మెంట్లలో ఆయన ప్రచారాన్ని నిర్వహిస్తారు. కాగా మరికొందరు జాతీయ నేతలు సైతం ప్రచారంలో పాల్గొననున్నారు. బీజేపీ యువమోర్చా జాతీయ అధ్యక్షుడు, బెంగళూరు సౌత్ ఎంపీ తేజస్వి సూర్య సైతం ప్రచారంలో పాల్గొంటారు. ఉత్తరప్రదేశ్ కు చెందిన ఎంపీ రవి కిషన్ పటాన్ చెరువు, కుత్బుల్లాపూర్, రాజేంద్ర నగర్ లో ప్రచారం నిర్వహించనున్నారు. మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్ సైతం ప్రచారం నిర్వహించనున్నారు. ఇకపోతే కేంద్ర మంత్రి అర్జున్ ముండా వర్ధన్నపేట, స్టేషన్ ఘనపూర్ లో బుధవారం, గురువారం వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రచారం చేపడుతారు.

## ఏళ్లలో 1,60,083 ఉద్యోగాలు భర్తీ చేశాం

మొదటిపేజీ తరువాయి

వంటి వివరాలను వెబ్ సైట్లో అందుబాటులో ఉంచారు. తొమ్మిదిన్నరేళ్లలో 2,32,308 ప్రభుత్వ ఉద్యోగాలను గుర్తించి అందులో లక్షా అరవై వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని పూర్తి చేసినట్లు కేటీఆర్ తెలిపారు.

మంత్రి కేటీఆర్ ప్రారంభించిన వెబ్సైట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ భర్తీ చేసిన ఉద్యోగాలు కూడా పొందుపరిచారు. దీంతో పాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత ఏ శాఖలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారనే విషయాన్ని స్పష్టంగా తెలిపారు. మొత్తం 2,32,308 ఉద్యోగాలు గుర్తించగా.. అందులో 2,02,735 వాటికి నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు. వాటిలో పూర్తిగా 1,60,083 ఉద్యోగాల నియామక ప్రక్రియ పూర్తి అయిందని.. 42,652 ప్రక్రియ పెండింగ్లో ఉందని వెల్లడించారు. ఈ వెబ్సైట్లో ప్రస్తుతం రాష్ట్రంలో పని చేస్తున్న ఉద్యోగాల వివరాలను సైతం ఉంచారు. ప్రభుత్వ శాఖల వారీగా కూడా ఉద్యోగ నియామక వివరాలు ఉన్నాయి.

జనాభాతో పోల్చి చూసినప్పుడు దేశంలోనే అత్యధిక ఉద్యోగాలను భర్తీ చేసిన రాష్ట్రంగా తెలంగాణ ప్రభుత్వం అగ్రస్థానంలో నిలుస్తుందని కేటీఆర్ అన్నారు. నిరుద్యోగులతో జరిగిన చర్చ సందర్భంగా ప్రభుత్వ అధికారిక లెక్కలతో కూడిన వివరాలను యువతకు అందించారు. ఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన తర్వాత కూడా పలు రాజకీయ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారంతో యువతలో పలు అపోహలు నెలకొన్నాయని నిరుద్యోగులు తెలిపారు. ఈ విషయాన్ని వారు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క విద్యార్థి, యువతీ యువకులు ఈ వెబ్సైట్ను సందర్శించి వాస్తవాలు తెలుసుకోవాలని మంత్రి కేటీఆర్ కోరారు.

## మధిర ప్రజలను బీఆర్ఎస్ నేతలు కొనలేరు

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ నేతలు కొనలేరని భట్టి పేర్కొన్నారు. ఎంతమంది నేతలు వచ్చినా.. తనను ఓడించలేరని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రమంతా తిరిగానని.. కేసీఆర్‌లాగా తాను ఫామ్‌హౌస్‌లో పడుకోలేదని దుయ్యబట్టారు. ప్రజల సమస్యలకు పరిష్కారం కోసమే ఆరు గ్యారంటీలు పెట్టామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 100 రోజుల్లోనే అమలు చేస్తామని స్పష్టం చేశారు.





## పిల్లుట్ల రఘుకు తండావాసుల జన నీరాజనం

- 'సింహం' గుర్తుకే ఓటేస్తామంటున్న గిరిజనులు
- జగ్గుతండాలో రఘుకు 600 మంది యువకుల ఘన నస్వాతగం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటమి భయం: పిల్లుట్ల రఘు
- కాంగ్రెస్, బీజేపీ అన్న అమాయకుల పోరాటం..

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** హుజూరాబాద్ ఇండిపెండెంట్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం జగ్గుతండా, కప్పలకుంటతండా, హేమ్లా తండా పలు గ్రామాలలో మంగళవారం విస్తృత పర్యటనలు చేశారు. ఈ సందర్భంగా తండాల్లో గడప గడప తిరుగుతూ భరోసానిస్తూ ఊరి సమస్యలు ప్రజల సమస్యలు వింటూ 'సింహం' గుర్తుకు ఓటేసి అధికారంలోకి రాగానే అన్నిసమస్యలు తీరుస్తానన్నారు. తండా వాసులు కూడ మద్దతుని తెలిపి 'సింహం' గుర్తుకే ఓటేస్తామని హామీ ఇచ్చారు.మహిళలు కూడా ఇటువంటి నాయకుడే ఎమ్మెల్యే కావాలి అనడం సమంజసం.. ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీలకు ఓటు భయం పట్టుకుందని, తనపై అమ్ముడుపోయాడని అసత్య ప్రచారాలు చేస్తున్నారని కుమ్మక్కయి అమ్ముడుపోయే బ్యాచులు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలవి అని ఎవరిన్ని అసత్య ప్రచారాలు చేసిన సింగిల్ గా సింహం గుర్తుతో ఎమ్మెల్యేగా గెలుస్తానన్నారు. తాను స్వచ్ఛమైన ప్రజా సేవలు చేస్తుంటే, అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ అల్ప సంతోషం పడుతున్నారన్నారు . నియోజకవర్గంలో తను ప్రజా సేవలు చేస్తుంటే వారు భూకబ్జాలు, రౌడీయిజం, గుండాయిజం, పేకాట రాయలను పోషిస్తున్నారని, ప్రజల ఓట్లతో గెలిచి వారిని పట్టించుకోకుండా కాలక్షేపం చేస్తున్నారని ఇటువంటి నాయకులకు ప్రజలు అవకాశం ఇవ్వవద్దని ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి నియోజవర్గం నుంచి తరిమివేయాలని అన్నారు. ఇన్ని రోజులు ప్రజల్ని పట్టించుకోకుండా అధికారం అనుభవించి ఎలక్షన్ల దగ్గరకు వచ్చేసరికి మన ఇంటికి వచ్చి ఓట్లు అడిగే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కృష్ణానది ప్రాంతాల రైతులకు వ్యవసాయానికి ఉపయోగకరంగా నూతన లిఫ్టు నిర్మిస్తానని, లిఫ్టులను సొంత ఖర్చులతో బాగా చేపిస్తానని , ప్రజలకు సాగునీటి సౌకర్యం కల్పిస్తానని అన్నారు. తండాలన్నిటినీ ఎగతాటిపై తీసుకువచ్చి అన్ని పండుగలు కలిసి చేసుకునేలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో తీజ్, హోలీ పండుగలకు ప్రాధాన్యత ఇస్తానన్నాడు. పార్టీలు మనలో మనకు గొడవలు పెడతాయని, కేసులు పెడతాయని, పార్టీలను, పార్టీనాయకులను నమ్మవద్దని అన్నారు..పార్టీలకు కొమ్ములు కాసేవారికి ప్రభుత్వ పథకాలు దళిత బంధు,రైతుబంధు అన్ని వారికి అందుతున్నాయని.. సామాన్యుల పరిస్థితి దుర్భరంగా తయారైందని అన్నారు.. తనని సింహం గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే పార్టీలతో సంబంధం లేకుండా స్వచ్ఛమైన ప్రజాపాలనను చేసి చూపెడతానన్నారు. ఒకరు నియోజకవర్గాన్ని నేనే అభివృద్ధి చేశానని, మరొకరు రూ.3500 కోట్లతో అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్నారని అంత గొప్పగా అభివృద్ధి చేస్తే నియోజవర్గం దుమ్ముదులితో, రోడ్లన్నీ గుంతలతో నిండి ఉన్నాయన్నారు.. నీటి వసతిని రోడ్డులు పట్టించుకోని ఈ నాయకులు ప్రజలను ఎలా పాలిస్తారని పిల్లుట్ల రఘు అన్నారు.. నియోజవర్గంలో ప్రజలందరూ మార్పును కోరుకొని నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజలను ఆదుకున్న తనను సింహం గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే గెలిపిస్తే ప్రతి కుటుంబానికి అండగా ఉండి ప్రతి ఒక్కరి సమస్య ఊరి సమస్యను తీరుస్తానన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు దీటుగా తాను కూడా సొంత మేనిఫెస్టోను పెట్టానని ఎమ్మెల్యే గెలిచి అధికారంలోకి రాగానే రెండు సంవత్సరాల కాలంలో ప్రతి ఒక్క సమస్యను తీరుస్తానన్నారు. ప్రజలందరూ సహకరించి సింహం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని పిల్లుట్ల రఘు అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజలు, ఎఐఎఫ్ బి పార్టీ సింహం గుర్తు కార్యకర్తలు, రఘు అన్న అభిమానులు, ఓజో ఫౌండేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## బర్రెలక్కపై దాడి..

- కొల్లాపూర్‌లో హైటెన్షన్
- ఇండిపెండెంట్ గా నామినేషన్ వేయొద్దని ఎక్కడుంది?
- ఆవేదన వ్యక్తం చేసిన బర్రెలక్క
- ఓట్లు చీలుతాయనే భయంతోనే దాడి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

కొల్లాపూర్ లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఈ ఎన్నికల బరిలో దిగుతున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ బర్రెలక్క (శిరీష) పై దాడి జరిగింది.పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆమెపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి దిగారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బర్రెలక్క అలియాస్ శిరిష్ మీడియాతో మాట్లాడుతూ.. తనపై ఏ పార్టీ వారు దాడి చేశారో తెలియదని అన్నారు. తాను ఎన్నికల బరిలో ఉంటే ఓట్లు చీలుతాయనే భయంతో దాడికి దిగుతున్నారని మండిపడ్డారు. తమకు పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాలని కోరారు.

ఇప్పటికైనా ఓటర్లు మారాలని, మంచి నాయకులను గెలిపించాలని కోరారు. మీరు మంచోడని మీరు గెలిపించిన వారే తనపై దాడి చేశారన్నారు. ఇండిపెండెంట్ గా నామినేషన్ వేయకూడదని రాజ్యాంగంలో ఉందా? అని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి పూట ఫోన్లు చేసి భయపెట్టిస్తున్నారన్నారు. తనను బెదిరిస్తున్న వారు ఏ పార్టీ అని చెప్పట్లేదన్నారు. తన తమ్ముడిని కొట్టారన్నారు. తనకు సెక్యూరిటీని ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇలా దాడులు చేస్తూ తన లాంటి వారిని తొక్కిపడేస్తున్నారన్నారు. నిరుద్యోగుల కోసం తాను మాట్లాడడమే వారికి ఇబ్బంది కలిగిస్తోందన్నారు. తనకు ఏమైనా అయితే తన తల్లిదండ్రుల పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు బర్రెలక్క.

తెలంగాణ నిరుద్యోగుల తరఫున ఈ ఎన్నికల్లో బరిలో నిలిచారు బర్రెలక్క. కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగారు. అయితే, నామినేషన్ ను విత్ డ్రా చేసుకోవాలంటూ కొందరు వ్యక్తులు బర్రెలక్కను బెదిరించారు... మరి కొందరు డబ్బు ఆశ చూపించారు. ఎవరెన్ని చేసిన బర్రెలక్క మాత్రం పోటీలో నుంచి వెనక్కి తగ్గలేదు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నిరుద్యోగులు ఆమెకు మద్దతుగా నిలిస్తున్నారు. బర్రెలక్క తరఫున కొల్లాపూర్ నియోజకవర్గానికి చేరుకొని వారు ప్రచారం చేస్తున్నారు.



## వనపర్తికి నిరంజన్ రెడ్డి చెడ్డపేరు తెచ్చిండు..

మొదటిపేజీ తరువాయి

రాజశేఖర్ రెడ్డి కాదు..2018 నుంచి 2021 వరకు 83వేల మందికి రైతుబీమా ఇచ్చామని నిరంజన్ రెడ్డి ప్రకటించారు. మూడేళ్లలో 83వేల మంది రైతులను పొట్టన పెట్టుకున్న నరహంత ప్రభుత్వం బీఆరెస్ ప్రభుత్వం..తెలంగాణ వచ్చాక అధికారిక లెక్కల ప్రకారం 91వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనికి బాధ్యులు ఈ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్... కేసీఆర్ కాదా? "అని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. వనపర్తికి పరిశ్రమలు రావాలంటే ఇక్కడ కాంగ్రెస్ గెలవాలి. పాలమూరు జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా తీసుకునేలా మీరు నిర్ణయం తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందని కేసీఆర్ అంటుండు...చింతమడకకు రోడ్డు వేసింది...సిద్దిపేటలో కేసీఆర్ చదువుకున్న డిగ్రీ కాలేజి కట్టింది కాంగ్రెస్..కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ కుటుంబం నాంపల్లి దర్గా దగ్గర అడుక్కునేది అని రేవంత్ రెడ్డి విమర్శించారు.

తెలంగాణ వస్తే రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు ఉండవు అనుకున్నాం..తెలంగాణ వస్తే సింగరేణి, విద్యుత్ కార్మికులు తమ బతుకులు బాగుపడతాయని కలలు కన్నారు. దళితులు, గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబం... పార్టీ నేతల కలలు మాత్రమే నెరవేరాయి కేసీఆర్, కేటీఆర్, హరీష్, సంతోష్, కవిత కలలు నెరవేరాయి తప్ప ప్రజలకు ఒరిగిందేం లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ అవినీతి వల్లే మేడిగడ్డ కుంగిందని ఆరోపించారు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్షకోట్లు దోచుకుందని విమర్శించారు. పదేళ్లు కేసీఆర్ కు అవకాశం ఇచ్చారు... ఒక్క అవకాశం కాంగ్రెస్ కు ఇవ్వండి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతమన్నారు.

**'నాగం', 'మర్రి'ని తరిమికొట్టండి**

నాగర్ కర్నూలు గడ్డ మీద నుంచి నాగం, మర్రిని తరిమికొట్టండని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. 30 ఏండ్లుగా ఈ నియోజకవర్గంలో జనార్దన్ రెడ్డి పేరు మారుమోగుతోంది. అది నాగం జనార్దన్ రెడ్డి కావొచ్చు.. మర్రి జనార్దన్ రెడ్డి కావొచ్చు.. ఆయన సంగతి ఈయన... ఈయన సంగతి ఆయన చెప్పిండ్రు.. కొత్తగా చెప్పాల్సిందేం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ గెలిస్తే వట్టెం ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తీసుకుంటుందన్నారు. ఆదరించి అందలం ఎక్కిస్తే పాలమూరుకు కేసీఆర్ అన్యాయం చేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ పాలనలో పాలమూరులో వలసలు ఆగలేదన్నారు. పాలమూరు రంగారెడ్డిని ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. మంగళవారం నాగర్ కర్నూలు నియోజకవర్గంలో జరిగిన విజయభేరి జనసభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. "ఇందిరమ్మ రాజ్యం ఏం చేసిందని అడుగుతావా కేసీఆర్..సాగునీటి ప్రాజెక్టులు కట్టి తెలంగాణలో 70లక్షల ఎకరాలకు సాగునీరు అందించింది ఇందిరమ్మ రాజ్యం. కేసీఆర్ ఊరికి రోడ్డు వేసింది.. ఆయన చదివిన డిగ్రీ కాలేజీ కట్టింది ఇందిరమ్మ రాజ్యం. ఐటీని అభివృద్ధి చేసి ప్రపంచానికి ఐటీ నిపుణులను ఎగుమతి చేసింది ఇందిరమ్మ రాజ్యం..ఈ ఇందిరమ్మ రాజ్యం తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ కుటుంబం బిచ్చమెత్తుకునేది. ఆనాడు సింగిల్ విండో డైరెక్టర్ గా పోటీ చేయించింది కాంగ్రెస్ కాదా? యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా అవకాశం ఇచ్చింది ఇందిరమ్మ రాజ్యం కేసీఆర్ కు రాజకీయ భిక్ష పెట్టిందే ఇందిరమ్మ రాజ్యం. 2004లో రబ్బరు చెప్పులతో తిరిగే హరీష్‌ను ఎమ్మెల్యే కాకుండానే మంత్రిని చేసింది కాంగ్రెస్ అని మరిచిపోయావా? దొరల రాజ్యం కావాలో... ఇందిరమ్మ రాజ్యం కావాలో నిర్ణయించుకోండి" అన్నారు రేవంత్ రెడ్డి.

2004లో వైఎస్ రాజశేఖర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. రబ్బరు చెప్పులు వేసుకొని తిరుగుతున్న హరీష్ రావును ఎమ్మెల్యే కాకముందే మంత్రిని చేసి.. హరీష్ రావుకు బతుకునిచ్చిందే ఇందిరమ్మ రాజ్యమని రేవంత్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టిందే కాంగ్రెస్ పార్టీ.. కేటీఆర్, హరీశ్ లను మొదట మంత్రిని చేసింది ఇందిరమ్మ రాజ్యమేనని వివరించారు. కేసీఆర్ చదువుకున్న బడులను కూడా కాంగ్రెసే కట్టిందని తెలిపారు. ఓట్లు కొనుగోలు చేసి అధికారంలోకి వస్తామన్న కేసీఆర్ కుట్రలు చెల్లవని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ బిడ్డల ఆత్మగౌరవాన్ని మళ్లీ తీసుకువస్తామన్నారు. ఆకలిని చంపుకుంటాం కానీ.. ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టమని రేవంత్ రెడ్డి చెప్పారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరతామన్నారు. మహిళలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం.. ఎక్కడికి వెళ్లినా ఫ్రీ అని తెలిపారు.

**మీ బిడ్డగా అడుగుతున్నా...**

నేను ఈ మట్టిలోనే పుట్టా.. ఈ మట్టిలోనే కలుస్తా..ఈ ప్రాంత అభివృద్ధి కోసం నా జీవితాన్ని అంకితం చేస్తా.. పాలమూరు జిల్లాలో 14కు 14కు గెలిపించండి.. రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత మాదన్నారు. 75 ఏళ్ల తరువాత మీ పాలమూరు బిడ్డనైన నాకు సోనియమ్మ గొప్ప బాధ్యతను ఇచ్చారన్నారు రేవంత్ రెడ్డి. రాష్ట్ర కాంగ్రెస్ ను నడిపించే అవకాశం సోనియమ్మ ఇచ్చినందుకు మీరు ముందుండి నడిపించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. పాలమూరు బిడ్డలు ఆలోచన చేయండి... మీ బిడ్డగా మీ ముందు నిలబడి విజ్ఞప్తి చేస్తున్నామనకు ఒక్క అవకాశం వచ్చింది..ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని పాలమూరును పసిడి పంటల పాలమూరుగా మార్చుకుందామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ గడ్డపై నుంచి శపథం చేస్తున్నా..దొరల రాజ్యాన్ని బొంద పెట్టి.. ఇందిరమ్మ రాజ్యం తెస్తామన్నారు.

**50 వేల మెజారిటీతో వంశీ గెలుపు ఖాయం**

గువ్వల బాలరాజు రౌడీ మూక ప్రజలపై దాడి చేస్తున్నా ఇన్నాళ్లూ ఓపికగా ఉన్నాం.. నల్లమల బిడ్డలకు ఓపిక నశించింది..ఇకనుంచి దాడులను తిప్పికొడతాం.. దాడులు చేసేవాళ్లను ఇక్కడే బొందపెడతామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గంలో జరిగిన విజయభేరి జనసభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. చీమలదండుగా కదలివచ్చిన మిమ్మల్ని చూస్తోంటే..50 వేల మెజారిటీతో వంశీ గెలుపు ఖాయంగా కనిపిస్తోందన్నారు. తెలంగాణ వచ్చి పదేళ్లు గడిచినా ప్రజల స్వప్నం నెరవేరలేదు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో దొరల రాజ్యం కావాలో.. ఇందిరమ్మ రాజ్యం కావాలో నిర్ణయించుకోవాలన్నారు. గడీల పాలన పోవాలి.. ప్రజా పాలన రావాలన్నారు. ప్రజలు తలుచుకుంటే కేసీఆర్ గడీ నేలమట్టమవుతుంది..బీఆరెస్ ను బొంద పెట్టడం ఖాయం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు రేవంత్ రెడ్డి.

**ఏ రాత్రి కష్టం వచ్చినా సీటీ కొట్టండి.. మీకు అండగా వస్తా**

ఏ రాత్రి కష్టం వచ్చినా ఒక్క సీటీ కొట్టండి మీకు అండగా ఉండేందుకు వస్తా అన్నారు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. బోరబండ ప్రాంతం ఒకప్పుడు ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉండేది..అన్నా అంటే నేనున్నా అని పీజేఆర్ ఆనాడు మీకు అండగా ఉన్నారు. ఇప్పుడు మీ కోసం కొట్లాడటానికి.. మీకు అండగా ఉండేందుకు కాంగ్రెస్ నాయకులు ఉన్నారని రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన విజయభేరి జనసభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఇక్కడ రౌడీ మూకలు కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు దిగుతున్నారట...జాగ్రత్త... వచ్చేది మా ప్రభుత్వం.. ఒక్కొక్కరి మక్కెలు విరుగుతాయ్ అని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణచివేసింది కాంగ్రెస్ అందుకే హైదరాబాద్ నగర ప్రజలు శాంతి భద్రతల సమస్య లేకుండా ప్రశాంతంగా ఉంటున్నారు అన్నారు. బోరబండకు ఒక స్మశానవాటిక ఏర్పాటు చేయని సన్నాసులు... మళ్లీ ఓట్లు అడగడానికి వస్తుండ్రు అని విమర్శించారు. ఏ రాత్రి కష్టం వచ్చినా ఒక్క సీటీ కొట్టండి మీకు అండగా ఉండేందుకు వస్తా అన్నారు. పదేళ్లు కేసీఆర్ కు అవకాశం ఇచ్చారు.. కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇవ్వండన్నారు. పక్క గల్లీకి వెళితే కుక్క కూడా గుర్తుపట్టని పక్క పార్టీ వ్యక్తి... అజారుద్దీన్ ఎక్కడి నుంచి వచ్చారని అంటారా? అని విమర్శించారు. మోదీని ఎంత మంది గుర్తుపడతారో.. అజారుద్దీన్ ను అంత కంటే ఎక్కువ మంది గుర్తుపడతారు. అలాంటి అజారుద్దీన్ ను కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టింది..అజారుద్దీన్ హైదరాబాద్ లో పుట్టి పెరిగిన వ్యక్తి దేశం ఖ్యాతిని ప్రపంచానికి చాటిన వ్యక్తి అజారుద్దీన్. జూబ్లీహిల్స్ లో అజారుద్దీన్ ను గెలిపించండని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.





# ఫిరాయింపుదారుడు పరార్ కావాలె..

- **మూడో నంబర్‌పై గుద్దితే ముక్కు పగిలిపోవాలే..**
- **ఎల్బీనగర్‌కాంగ్రెస్‌అభ్యర్థి మధుయాష్కీగౌడ్**

**ఎల్బీనగర్, విశాల భారతి:** ఎల్బీనగర్‌ప్రజల దెబ్బకు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పార్టీ ఫిరాయించిన వ్యక్తి పరార్‌కావాలని పీసీసీ ఎలక్షన్‌ప్రచార కమిటీ చైర్మన్ , మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్‌అన్నారు. మూడో నంబర్‌పై గుద్దితే సుధీర్‌రెడ్డి ముక్కు పగిలిపోవాలని చెప్పుకొచ్చారు. మంగళవారం నాగోల్ డివిజన్ జైపూర్ కాలనీలో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఇసుకేస్తే రాలనంతగా జనం హాజరయ్యారు.వేలాదిగా జనం స్వచ్ఛందంగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ గారు మాట్లాడుతూ జైపూర్ కాలనీకి వచ్చి అభివృద్ధి గురించి మాట్లాడు... ప్రజలు పరిగెత్తించి తరిమికొడతారన్నారు. నాగోల్ లో మూసి నది పరివాహక ప్రాంతంలో మహిళల బంగారు పుస్తెలు నల్లబడుతున్నాయన్నారు. రేషన్ కార్డ్ , దళిత బంధు , బస్తీ దవాఖాన రాలే, ఈ రాహు కాలంలో ఏవి రాలే నీ డబ్బు అహంకారం తో బస్తీలు తిరుగుతున్నావు నీ చెంచాలతో చిల్లర పనులు చేపిస్తున్నావని ఆరోపించారు. బాగ్తా నహి బగాయించాడానికి వచ్చిన అని అన్నారు. పారిపోయేటన్ని కాదు అవినీతిపరులను తరిమి కొట్టేవాన్ని, ఎల్బీనగర్ నా గడ్డ , ఇది కాంగ్రెస్ అడ్డ అన్నారు. దత్తత తీసుకుని చెరువులోకి మురికి కాలువలు కలపడం వల్ల దుర్గంధం వస్తుందన్నారు. తోడు దొంగలను పక్కన పెడితే రంగ బిళ్ళ లాగా ఉంటారని అన్నారు. ఆత్మగౌరవాన్ని అమ్ముకున్న వ్యక్తి ప్రజలకి చేస్తాడా,? అని ప్రశ్నించారు. కరెంట్ లేకున్నా నీళ్ళు లేకున్నా పాపాయిగూడలో ఉంటున్నాం, నీ డబల్ బెడ్ రూమ్లు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. సభ నిర్వహకులు జక్కిడి శ్రావణ్ కుమార్, నాగోల్ రాములు, సహా రమణ భవాని దేరంగుల కృష్ణ దాస్ సురేష్ రాజ్ కిరణ్ కర్ణాటక చిరంజీవి ఎస్సీ కుల సంఘాలు మద్దతు తెలిపారు. నాగోల్ డివిజన్ , జైపూర్ కాలనీ, జితేందర్, మంజుల రెడ్డి,నర్సింహ సుధాకర్

**మెట్రోలో మధుయాష్కీ వినూత్న ప్రచారం..**

తెలంగాణలో ఎన్నకల ప్రచారం తారాస్థాయికి చేరింది. ప్రచారానికి వారం రోజులే సమయం ఉండడంతో పార్టీలు ప్రచారంతో హోరెత్తిస్తున్నాయి. అయితే అభ్యర్థులు వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. తాజాగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, కాంగ్రెస్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ వినూత్నంగా ప్రచారం చేపట్టారు. సాధారణ ప్రజల్లో ఒకడిగా కలిసిపోయి ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ నుంచి ప్రయాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణికులతో మాట్లాడుతూ వారి కష్టనష్టాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా ఐటి ప్రొఫెషనల్స్, ఇతర ఉద్యోగులతో మాట్లాడారు. మెట్రో ప్రాజెక్టు 2008లో కాంగ్రెస్ ప్రభుత్వము ప్రారంభించిన విషయాన్ని ప్రజలకు వివరించారు. నేడు నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించడమే కాకుండా సమయాన్ని కూడా ఆదా చేస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ విజనరీ పార్టీ అని పేర్కొన్నారు. ఏ ప్రాజెక్టు రూపొందించిన భవిష్యత్ తరాలకు బ్రహ్మాండంగా ఉపయోగపడేలా కలకాలం నిలిచేలా ఉంటుందన్నారు.

కాలేశ్వరం ప్రాజెక్టు కట్టిన రెండేళ్లకి ప్రమాద దశకు చేరిందన్నారు. జవహర్ లాల్ నెహ్రూ హయాంలో కాంగ్రెస్ కట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇప్పటికి చెక్కుచెదరలేదని చెప్పారు. ఇది కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధత అని మధు యాష్కీ స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. కమీషన్లు కాంట్రాక్టులు అంటూ తెలంగాణలో విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. భవిష్యత్తు తరాల నిధిని కాపాడేది కాంగ్రెస్ పార్టీ ఒకటేనని తేల్చి చెప్పారు. ప్రజలు విశ్వాసముంచి మీకోసం మీ పిల్లల భవిష్యత్తు కోసం ఈసారి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేయాలని కోరారు.

# తమిళనాడు, తెలంగాణకు పోలికలు..

- **రెండు రాష్ట్రాల్లోనూ అవినీతి కుటుంబ పార్టీలే..**
- **హైదరాబాద్ ప్రభుత్వ స్కూళ్లలో టాయ్ లెట్స్ లేవు**
- **తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై**



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో :**
తమిళనాడు, తెలంగాణకు చాలా దగ్గరి పోలికలున్నాయని, ఈ రెండు రాష్ట్రాల్లో అవినీతి, కుటుంబ పార్టీలు ఏలుతున్నాయని తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై విమర్శలు చేశారు. సోమాజిగూడ బీజేపీ మీడియా సెంటర్ లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రాష్ట్రాల్లో విద్య, వైద్యం సహా అన్నిరంగాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆయన ధ్వజమెత్తారు. రాజధాని హైదరాబాద్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో టాయ్ లెట్స్ కూడా లేవని విరుచుకుపడ్డారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు మద్యంపై వచ్చే ఆదాయాన్ని నమ్ముకున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమిళనాడులో 18 నుంచి 60 మధ్య వయసున్న 90 శాతం మంది యువత మద్యానికి బానిసలయ్యారని ఆవేదన వ్యకత్ంచేశారు. తమిళనాడులో 9 మంది మంత్రుల మీద అవినీతి కేసులున్నాయని, ఇక్కడా అదే పరిస్థితి నెలకొందన్నారు. ప్రత్యామ్నాయం కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు నవంబర్ 30 కోసం ఎదురుచూస్తున్నారని, ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపించడం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. ఐటీ హబ్ అని ప్రచారం చేసుకుంటున్న బీఆర్ఎస్.. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యపై ఏం చెబుతారని ఆయన ప్రప్నించారు. ధరణి అవకతవకలకు ఏం సమాధానం చెప్తారని నిలదీశారు. టీఎస్పీఎస్సీ లీకేజీతో బీఆర్ఎస్.. యువత జీవితాలతో ఆడుకుందని విరుచుకుపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తాను పర్యటించానని, అక్కడి ప్రజలు ప్రభుత్వ తీరుపై చాలా ఆగ్రహంతో ఉన్నారని ఆయన పేర్రకొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ అవినీతి, కుటుంబ పార్టీలేనని ఆయన పేర్కొన్నారు. ఒక పార్టీ హైదరాబాద్ పై కన్నేస్తే, మరోపార్టీ ఢిల్లీపై కన్నేసిందన్నారు.

# బీఆర్ఎస్ 48, బీజేపీ 70, కాంగ్రెస్ 71శాతం




- **తెలంగాణలో ప్రధాన పార్టీల అభ్యర్థుల నేర చరిత్ర**
- **ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ చైర్మన్ పద్మనాభరెడ్డి**

**విశాలభారతి,హైదరాబాద్:** ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునే ముందు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల నేర చరిత్రను చూడాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ చైర్మన్ పద్మనాభరెడ్డి పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రముఖంగా ఉన్న బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం నాలుగు పార్టీల అభ్యర్థుల నేర చరిత్ర, వారిపై ఉన్న కేసులను వివరించారు. అలా నేర చరిత్ర ఉన్న వారిలో ఏయే పార్టీలు ఎంత మందికి సీట్లను కేటాయించాయో తెలిపారు. పద్మనాభరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న 48 శాతం మంది అభ్యర్థులపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. భారతీయ జనతా పార్టీ తరపున ఎన్నికల బరిలో నిలిచిన వారిలో 70 శాతం మంది అభ్యర్థులపై, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్లో అత్యధికంగా 71 శాతం మందిపై, ఎంఐఎం పార్టీ అభ్యర్థుల్లో 50 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఆయన వివరించారు.

గెలుపు గుర్రాల వేటలో అన్ని రాజకీయ పార్టీలు నేర చరిత్ర ఉన్నవారికి టికెట్లు ఇచ్చాయని పద్మనాభరెడ్డి పేర్కొన్నారు. 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ప్రధాన పార్టీల తరపున 360 మంది అభ్యర్థులు బరిలో నిలిచారని.. వారిలో 226 మందికి నేర చరిత్ర ఉందని తెలిపారు. ఈ కేసుల్లో ఉద్యమం సందర్భంగా కొన్ని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినందుకు మరికొన్ని నమోదయ్యాయని వివరించారు. సగం మంది అభ్యర్థులపై భూ ఆక్రమణ, బెదిరింపులు, ఇతర నేరాలకు సంబంధించిన కేసులున్నాయన్నారు. అత్యధికంగా రేవంత్ రెడ్డి, రాజాసింగ్‌లపై 89 చొప్పున కేసులు నమోదైనట్లు స్పష్టం చేశారు. ఆ తర్వాతి స్థానాల్లో బండి సంజయ్‌పై 59, ఖానాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జుపై 52, ఈటెల రాజేందర్‌పై 44 కేసులు ఉన్నాయని ఆయన వెల్లడించారు.



# కాంట్రాక్టుల కోసం రాజకీయాల్లోకి రాలే..

- **మునుగోడు అభివృద్ధి కోసమే వచ్చా..**
- **బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి**

**విశాల భారతి, మునుగోడు:** మునుగోడు అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, కాంగ్రెస్ నేత మాదిరిగా కాంట్రాక్టుల కోసం పార్టీలు మారలేదని బీజేపీ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కృష్ణారెడ్డి చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్, కైతపురం, యనగంటి తండా, అల్లపురం, కొయ్యల గూడెం, ఎల్లంబావి, ధర్మాజీగూడ, ఎల్లగిరి వరకు వార్తలు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి గారు గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

**ఆత్మీయ సమ్మేళనం గ్రాండ్ సక్సెస్**

మునుగోడు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ MLA అభ్యర్థి శ్రీ చలమల్ల క్రిష్ణారెడ్డి గారి గెలుపు కోసం హైదరాబాదులో ఈరోజున ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి భారీ స్థాయిలో హాజరై సభను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతీఒక్కరికీ కృతజ్ఞతలు మునుగోడు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ MLA అభ్యర్థి శ్రీ చలమల్ల క్రిష్ణారెడ్డి గారి గెలుపు కోసం హైదరాబాదులో ఈరోజున ME రెడ్డి గార్డెన్స్ సహారా రోడ్ వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి భారీ స్థాయిలో హాజరై సభను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు ,అభిమానులకు కృతజ్ఞతలు.మీ అందరి సహకారం తో మన కృష్ణన్నను మునుగోడు గడ్డపై గెలిపించుకుందాం బంగారు భవిష్యత్తు కు నాంది చుడతాం




# తెలంగాణలో మొదలైన హోమ్ ఓటింగ్..

**పోస్టల్ ఓటు వినియోగించుకుంటున్న వృద్ధులు, దివ్యాంగులు**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** ఇంటింటికి ఓటింగ్ సౌకర్యం నవంబర్ 27 వరకు అందుబాటులో ఉంటుందని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. ఈ సేవను వినియోగించుకోవడానికి, ఓటర్లు తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన ఐదు రోజుల్లో ఫారం 12డిని ఉపయోగించి రిటర్నింగ్ అధికారి (RO)కి దరఖాస్తును సమర్పించారు. ఇందుకు 80 ఏళ్లు పైబడిన వ్యక్తులు, వైకల్యం ఉన్న వ్యక్తులు, అవసరమైన సేవల్లోని ఉద్యోగులు హోమ్ ఓటింగ్‌కు అర్హులు. నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది ఓటు. మనం వేసే ఓటుతోనే నవసమాజ నిర్మాణం సాధ్యమవుతోంది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైన వజ్రాయుధం. అందుకే.. ఓటు అనే విలువైన ఆయుధాన్ని.. ప్రతి ఓటరు వినియోగించుకోవాలి. తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో వృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా హోమ్ ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించింది. ఈ క్రమంలోనే ప్రజాస్వామ్యం విలువను వివరిస్తూ.. ఓటు ప్రాధాన్యతను గుర్తించాలని ప్రచారం చేస్తున్నారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఓటు నమోదు అయ్యింది. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి నవంబర్ 21, మంగళవారం నాడు ఓ వృద్ధురాలు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. 91 ఏళ్ల అన్నపూర్ణ చుండూరి తన ఇంటి వద్దే ఓటు వేశారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం భారత ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన ఇంటి ఓటింగ్ సదుపాయాన్ని ఉపయోగించడం ద్వారా మొదటి ఓటరు అయ్యారు. ఎన్నికల అధికారులు, పోలీసులు ఆమె నివాసానికి పోస్టల్ బ్యాలెట్‌ను తీసుకెళ్లారు. ఇంటింటికి ఓటింగ్ సౌకర్యం నవంబర్ 27 వరకు అందుబాటులో ఉంటుందని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. ఈ సేవను వినియోగించుకోవడానికి, ఓటర్లు తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన ఐదు రోజుల్లో ఫారం 12డిని ఉపయోగించి రిటర్నింగ్ అధికారి (RO)కి దరఖాస్తును సమర్పించారు. ఇందుకు 80 ఏళ్లు పైబడిన వ్యక్తులు, వైకల్యం ఉన్న వ్యక్తులు, అవసరమైన సేవల్లోని ఉద్యోగులు సేవకు అర్హులు. ఈసారి మొత్తం 28 వేల 57 మందికి ఇంటి దగ్గరే ఓటేసే సదుపాయాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. పోస్టల్ బ్యాలెట్ కోసం 44 వేల 97 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో అర్హత ఉన్న 28 వేల 57 మందికి అవకాశం కల్పించారు. 80 ఏళ్లు పైబడిన వారు, వికలాంగులు, ఇతరత్రా కారణాలతో నడవలేని స్థితిలో ఉన్నవారు ఇలా ఇంట్లోంచే ఓటు వెయ్యొచ్చు. ఇందుకోసం D12 ఫామ్ సమర్పించారు. దాన్ని BLOలు చెక్‌చేసి ఇంటి నుంచే ఓటు వేయడంపై నిర్ణయం తీసుకుంటారు. అర్హులైన ఓటర్లు పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకునేలా సేవలో భాగంగా ఇద్దరు పోల్ వర్కర్లు ఇంటింటికీ వెళ్తారు. తెలంగాణ వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో ఈ నెల 30వ తేదీన జరగనున్నాయి. ఐతే.. ఈలోపే హోమ్ ఓటింగ్ జరుగుతుంది. దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు అధికారులు వెళ్లి ఓటు వేయిస్తున్నారు..హోమ్ ఓటింగ్ నమోదు అయిన తర్వాత ఇతర ఓట్లతో కలిపి డిసెంబర్ 3న లెక్కించడం జరుగుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ ఓటింగ్ ప్రక్రియ గోప్యతంగా నిర్వహిస్తున్నట్లు, మొత్తం ఓటింగ్ ప్రక్రియను వీడియోగ్రఫీ ద్వారా రికార్డ్ చేసి, రిటర్నింగ్ అధికారులకు సమర్పించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చూసేందుకు ఇలా చేస్తున్నారు. ఇదిలావుంటే తెలంగాణలో నవంబర్ 30న పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేసి ఆగం కావొద్దు

- **ఆరు గ్యారంటీలు ఏమో కానీ ఆరు నెలలకో ముఖ్యమంత్రి పక్కా**
- **నమ్మి ఓటేస్తే మోసపోవడం ఖాయం**
- **మంత్రి హరీశ్‌రావు**



విశాలభారతి, స్టేట్ బ్యూరో: కాంగ్రెస్‌కు అధికారమిచ్చి కర్ణాటక ప్రజల్లా తెలంగాణ ప్రజలు ఆగం కావొద్దని మంత్రి హరీశ్‌రావు కోరారు. కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారంటీలు ఏమో కానీ ఆరు నెలలకో ముఖ్యమంత్రి పక్కా మారతారని ఎద్దేవా చేశారు. మూడు గంటల కరెంట్‌తోనే మూడు ఎకరాలు పారుతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అంటున్నారని.. రైతుబంధు ఖర్చు దుబారా అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెబుతున్నారన్నారు. అలాంటి వారి మాటలు నమ్మి ఓటేస్తే మోసపోవడం ఖాయమని చెప్పారు. హుస్నాబాద్ ఎన్నికల ప్రచారంలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. 'కాంగ్రెస్ మేనిఫెస్టో కంటే భారాస మేనిఫెస్టో వందరెట్లు నయం. అందులోని అంశాలను భారాస కార్యకర్తలే ప్రజలకు వివరించాలి. పింఛను, గ్యాస్ సిలిండర్, రైతుబంధు.. ఇలా భారాస ఇస్తున్న వాటినే పేర్లు మార్చి కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చారు. వంద అబద్ధాలాడైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కర్ణాటకలో ఉపన్యాసాలతో ఊదరగొట్టారు. అధికారంలోకి వచ్చిన తరువాత అటు చూడటమే మానేశారు. వారు ఇక్కడ కూడా మళ్లీ ఆరు గ్యారంటీలను ప్రచారం చేస్తున్నారు. అవి అమలు చేసే హామీలు కావు. కరోనా కారణంగా భారాస ప్రభుత్వం కొన్ని హామీలను అమలు చేయడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా మెజారిటీ హామీలు నెరవేర్చాం. కాంగ్రెస్ పుణ్యమా అని బీడీకట్టపై పుర్రెగుర్తు, భాజపా పుణ్యమా అని జీఎస్టీ వచ్చింది. బీడీ కార్మికులకు పింఛన్లు ఇచ్చిన ఘనత భారాసకే దక్కుతుంది. కల్లుగీత కార్మికులకు పోలీసుల వేధింపులు లేకుండా చేశాం. వైన్‌షాపు టెండర్లలో రిజర్వేషన్లు కల్పించాం. మరోసారి భారాస అధికారంలోకి వస్తే జనవరి నుంచి రేషన్ షాపుల్లో సోనామసూరి బియ్యం ఇస్తాం' అని హరీశ్‌రావు చెప్పారు.





# దగాకోరు దయాకర్‌రావును తరిమికొట్టాలి

- **పాలకుర్తి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మామిడాల యశస్వినీరెడ్డి**
- **దశాబ్ధాలుగా పాలకుర్తిని దగా చేసిండని ఫైర్**

**పాలకుర్తి, విశాల భారతి:** వీరనారి చాకలి అయిలమ్మ పుట్టిన పాలకుర్తి గడ్డను స్ఫూర్తిగా తీసుకుని నయా నిజాం కేసీఆర్ ను, దగాకోరు దయాకర్ రావును తరిమికొట్టడానికి సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్వినీ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మడిపల్లి, కంటాయపాలెం గ్రామాల్లో యశస్వినీ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలకుర్తి మాట్లాడుతూ వీరనారి చాకలి అయిలమ్మ పుట్టిన గడ్డ ఈ పాలకుర్తి అన్నారు. చాకలి అయిలమ్మ ను స్ఫూర్తిగా తీసుకుని గడీల పాలను బద్దలు కొట్టాలని, నియంత పాలన సాగిస్తున్న కేసీఆర్ ను, పాలకుర్తి ప్రజలను దశాబ్ధాలుగా దగాచేస్తున్న దయాకర్ రావు ను తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే గా తనని గెలిపిస్తే నియోజక వర్గానికి పలు రకాల ఇండస్ట్రీస్‌తీసుకువచ్చి.. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, ఎమ్మెల్యే గా గెలిపిస్తే నాకు వచ్చే జీతం కూడా నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం ఉపయోగిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని చెప్పారు. మన పథకాలను చూసి కాపీ కొట్టి 100 రూపాయలు తగ్గించి చేశారని, అవి నమ్మవద్దని హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో తనని గెలిపించాలని కోరారు.





# పవన్ ఎన్నికల ప్రచారం షెడ్యూల్ ఖరారు

- **ఏం మాట్లాడతారా అని సర్వత్రా ఆసక్తి**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రచారం చేయబోతున్నారు. ఆ పార్టీ అభ్యర్థులతో పాటు కూటమిలో ఉన్న బీజేపీ అభ్యర్థుల తరపున కూడా పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి రావు పద్మకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 25న తాండూరులో జనసేన అభ్యర్థి శంకర్ గౌడ్కు మద్దతుగా ప్రచారంలో పాల్గొననున్న పవన్ కల్యాణ్.. 26న కూకట్‌పల్లిలో జనసేన అభ్యర్థి ప్రేమ్ కుమార్కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అలాగే తెలంగాణలో ప్రధాని మోదీ పాల్గొనే బహిరంగ సభల్లోనూ హాజరు కానున్నారు. ఈ సభల్లో కూడా పవన్ మాట్లాడనున్నారు.
ఎన్నికల్లో బీజేపీతో ఒప్పందం కుదుర్చుకున్న జనసేన.. తెలంగాణలో 8 స్థానాల్లో పోటీ చేస్తోంది. 111 స్థానాల్లో పోటీ చేస్తున్న బీజేపీకి మద్దతు ఇచ్చింది. ఈ క్రమంలో ఇరు పార్టీల అగ్ర నాయకులు తమ అభ్యర్థుల తరపున విస్తృత ప్రచారం నిర్వహించనున్నారు. జనసేన తరపున పవన్ ఇప్పటి వరకు ఎలాంటి ప్రచారంలోనూ పాల్గొనలేదు. రాష్ట్రంలో తొలిసారిగా ప్రచారం చేయనుండటంతో పవన్ కల్యాణ్ ఏం మాట్లాడతారనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. తన ప్రసంగాల్లో తెలంగాణ ఉద్యమాన్ని, నేతల పోరాటాన్ని విరివిగా ప్రస్తావించే పవన్.. అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్లపై ఎలాంటి వ్యాఖ్యలు చేస్తారు, తమ అభ్యర్థుల గెలుపు కోసం పవన్ ఓటర్లను ఎలా ఆకట్టుకుంటారని జనసేన, బీజేపీ శ్రేణులతో పాటు అందరూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

## బిజెపి పార్టీ తోనే దేశాభివృద్ధి

# కేంద్రమంత్రి శోభ కరందలాజే

- రాష్ట్ర పథకాలలో కేంద్రం వాటా ఉంది
- కేంద్ర పథకాలను బిఆర్ఎస్ పార్టీ సొంత పథకాలుగా చెప్పకుంటుంది
- నార్కెట్పల్లి మండల ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి



**నార్కట్ పల్లి విశాలభారతి:** బిజెపి పార్టీతోనే దేశ అభివృద్ధి జరుగుతుందని కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శోభా కరందలాజే అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నకిరేకల్ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నకిరేకంటి మొగులయ్య కి మద్దతుగా నార్కట్పల్లి మండలం అమ్మన బోలులో పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మన దేశం ప్రపంచ దేశాలకు పోటీగా అభివృద్ధి చెందిందన్నారు. భారతదేశం అభివృద్ధిలో ప్రపంచ అగ్రదేశాల సరసన నిలిచిందన్నారు. దొంగ హామీలను ప్రకటిస్తున్న బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉందని దాన్ని విస్మరించి తామే పథకాలు ప్రవేశపెట్టినట్టు, కేంద్రం తెలంగాణకి అన్యాయం చేస్తుందని ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. రాష్ట్రాలను అభివృద్ధి చేయడమే బిజెపి ప్రధాన ఉద్దేశమని రాష్ట్రాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని బహుశా బిఆర్ఎస్ ప్రభుత్వం మర్చిపోయిందని అందుకే ప్రధాన మంత్రిని విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. పేద ప్రజలకు ఉపయోగపడే ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెడితే బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. కేంద్రం నుంచి లక్షల ఇళ్లకు డబ్బులు ఇచ్చిన ఇప్పటివరకు ఒక్క ఇల్లు పంపిణీ చేయలేదని ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడు బాగుపడాలంటే అది కేవలం బిజెపి తోనే సాధ్యమని ప్రతి ఒక్కరు బిజెపికి మద్దతుగా నిలవాలని ఈ నెల 30న జరిగిన ఎన్నికల్లో నకిరెకంటి మొగలయ్య కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ఆర్ ప్రదీప్, జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగొని అనిత, జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు గోలి ప్రభాకర్, అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, మండల అధ్యక్షులు కొరివి శంకర్ తాటిపాముల శివకృష్ణ పొట్లపల్లి నరసింహ, జిల్లా నాయకులు రాపోలు సంతోష్ ఎడమ పురుషోత్తం రెడ్డి పాల్వాయి భాస్కర్ రావు రాపోలు గాయత్రి మల్లె బోయిన రమేష్, తులసి, మహేష్, శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెర కుల అభివృద్ధికి కృషి చేస్తాం

- కోదాడ నియోజకవర్గంలో ఇళ్లు లేని వారందరికీ ఇల్లు నిర్మిస్తాం
- వడ్డెర కుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ విశాల భారతి:** బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే సబ్బండ కులాల అభివృద్ధి సంక్షేమం జరిగిందని కోదాడ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం గుడుగుండ్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో వడ్డెర కుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి ప్రజలకు చెప్పిన హామీలు మొత్తం నెరవేర్చామని అన్నారు. కారు గుర్తుకు వేసిన ఓటు కోదాడలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చింది అని అన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవదని వారు అన్నారు. రాష్ట్రంలో ఇళ్లు లేని వారు ఉండకూడదు అనేది సిఎం కేసిఆర్ లక్ష్యం అనీ, కోదాడ నియోజకవర్గంలో కూడా ఇళ్లు లేని వారు ఉండకూడదు అనేదే నా శపథం అని అన్నారు. గత మ్యానిఫెస్టోలను నూటికి నూరు శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు కేసిఆర్ మాత్రమే అని అన్నారు. బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే మహిళా సంఘాల అభివృద్ధి జరిగిందన్న ఎమ్మెల్యే పనిచేసే ప్రభుత్వానికి సబ్బండ వర్గాలు అండగా నిలబడాలి అని కోరారు. మరోసారి శాసన సభ్యుడిగా ఆశీర్వదించండి మీ సేవకుడిగా పనిచేస్తా అన్నారు. ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. సీఎం కేసీఆర్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందన్నారు. అధికారంలోకి రాగానే మహిళలకు సౌభాగ్యలక్ష్మి అందిస్తామని, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవొద్దని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి, కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని అభ్యర్థించారు. వడ్డెర కుల అభివృద్ధికి సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం కుల పెద్దలందరూ ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన వడ్డెర కులానికి చెందినవారు టిడిపి నాయకులు చింతల కొండల్, చల్లా వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో 200 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాడికి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వడ్డెర సంఘం అధ్యక్షులు బత్తుల ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, పట్టణ మైనార్టీ నాయకులు నయీమ్, కౌన్సిలర్ లు ఒంటి పులి రమా శ్రీనివాస్, చింతల నాగేశ్వరరావు, కుల సంఘ పెద్దలు చింతల లింగయ్య, పల్లపు పుల్లయ్య, అలకుంట్ల నరసింహ, రాపాణి శ్రీను, వేముల వెంకన్న, తురక పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను నిండా ముంచినోళ్లకు మళ్లీ ఓట్లా?

- బీఆర్ఎస్ కు ఓటేస్తే నిరుద్యోగులకు చావే దిక్కు
- ఉద్యోగాల పేరు చెప్పి ఎర్రబెల్లి మోసం చేశారు
- కేసీఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావుపై నిరుద్యోగుల ఫైర్




**పాలకుర్తి విశాల భారతి:** నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో తమను కేసీఆర్ ఘోరంగా మోసం చేశారని విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. సొంత రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వచ్చి తమ బతుకులు బాగుపడుతాయనుకున్న లక్షలాది యువకులను కేసీఆర్ ప్రభుత్వం నిండా ముంచిందని వారు కడుపు మంటతో రగిలిపోతున్నారు. కేసీఆర్ ను నమ్మి రెండు సార్లు అధికారం కట్టబెడితే పట్టుమని పదివేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని ఆరోపిస్తున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గతేడాది నోటిఫికేషన్ల మీద నోటిఫికేషన్లు జారీ చేసి ఆ తర్వాత పేపర్ లీక్ లకు పాల్పడి తమ జీవితాలతో ఆడుకున్న వ్యక్తి కేసీఆర్, ఆయన పార్టీ ప్రజా ప్రతినిధులని నిరుద్యోగులు మండిపడుతున్నారు. అప్పు చేసి వేలకు వేలు ఫీజులు కట్టి కోచింగ్ తీసుకుంటే పేపర్ లీక్ తో తమ జీవితాలు తలకిందులయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అంటూ తమ జీవితాలతో ఆడుకున్నారని, రిక్రూట్ మెంట్ లో అవతవకలు జరగడంతో ఎందరో నిరుద్యోగులు తమ ప్రాణాలు తీసుకుంటున్నారని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థులు, ప్రజా ప్రతినిధులపై నిరుద్యోగులు తిరుబడుతున్నారు. తమను నిండా ముంచి ఏ ముఖం పెట్టుకొని మళ్లీ ఓట్లు అడగటానికి వచ్చారని నిలదీస్తున్నారు. ఈ క్రమంలోనే పాలకుర్తి నియోజకవర్గంలో ప్రచారంలో తిరుగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై కూడా నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నేతలు తిరగబడుతున్నారు. పాలకుర్తి నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎంతమందికి ఉద్యోగాలు కల్పించావంటూ ఎర్రబెల్లిని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది నిరుద్యోగులు తమ బాధలను విశాల భారతితో పంచుకున్నారు. రెండు సార్లు గ్రూప్ 1 ప్రిలిమ్స్ కు క్వాలిఫై అయ్యా.. జి.లక్ష్మణ్, నాంచారి మడూరు, తొర్రూరు మండలం గ్రూప్ 1 ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో చాలా ఏళ్లుగా కష్టపడి చదువుతున్నా. ఈ క్రమంలోనే గతేడాది టీఎస్ పీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1 ప్రలిమ్స్ లో క్వాలిఫై అయ్యా. అయితే పేపర్ లీక్ కావడంతో గ్రూప్ 1 పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించారు. ఈ సారి కూడా క్వాలిఫై అయితే రెండోసారి కూడా పరీక్ష రద్దు అయ్యింది. దీంతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యా. జేఎల్, డీఎస్సీ వంటి ఎగ్జామ్ లపై కూడా నమ్మకం పోయింది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే కేసీఆర్ జాబ్ నోటిఫికేషన్లు వేశారే తప్ప నిరుద్యోగులపై ఆయనకు ఎలాంటి ప్రేమ లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రవళిక లాగా ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతారు. బీఆర్ఎస్ ను గద్దె దించితేనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుంది.



## అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ని గెలిపించండి

**చిట్యాల విశాలభారతి:** నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మరోసారి అధిక మెజార్టీతో గెలిపించాలని చిట్యాల ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుండ్రాంపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గ గణనీయంగా అభివృద్ధి చెందిందని కుల మతాలకి, పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా చూశారన్నారు. చిట్యాల మండలంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ భవనాలు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, పెన్షన్ లని ఇలా ప్రభుత్వం అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకాన్ని అందించి అభివృద్ధి చేశారని అన్నారు. అనంతరం మండల మహిళా అధ్యక్షురాలు చేరకుపల్లి శశిరేఖ మహేష్ మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే లింగయ్య కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ వాజిద్, వివిధ హోదాలో ఉన్న నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సౌకర్యాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు

- బర్రె జహంగీర్, మాజీ మున్సిపల్ చైర్మన్..

**భువనగిరి విశాల భారతి:** లంద గుట్ట యాదవ సంఘం ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థి కుమార్తె కీర్తి రెడ్డి, మరియు బర్రె జహంగీర్ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు వారు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించాలని గతంలో నేటి ప్రజా ప్రతినిధులు మా సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి నేటి వరకు కూడా ఇక్కడ ముఖం చాటె సారని అన్నారు, మేము ముఖ్యంగా డ్రైనేజీలు లేక, వర్షం కారణంగా మా ఇళ్లలోకి నీరు వచ్చి నానా ఇబ్బందులు పడుచున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాలనీ సమస్యలను పరిష్కరిస్తామని, స్ట్రీట్ దీపాలు, డ్రైనేజీలు, గుట్ట నుండీ వచ్చు వర్షం నాలా ఏర్పాటుకు అన్ని రకాలుగా తోడుగా ఉంటామని అన్నారు. "భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గారెంటిలను అమలు పరుస్తుంది అని 1.మహాలక్ష్మి పథకం కింద ప్రతి అడపడుచుకు 2500/లు, 2.గ్యాస్ కేవలం 500/లకే, 3.RTC బస్ లో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం, 4.రైతుల 2.00 ల రుణ మాపి 5.ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల కింద 5.00 లక్షలు 6.వృద్ధులు, వితంతువులకు 4000/ పింఛన్లు మొదలైన వాటిని అమలు పరుస్తారని వివరించారు.



## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పారదర్శకంగా జరగాలి

- ముందుగా సమాచారం అందించాలి
- ఉల్లంఘన పై క్రమశిక్షణా చర్యలు తప్పవు
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్.

సూర్యాపేట విశాలభారతి: జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టనున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ లో పోస్టల్ బ్యాలెట్ విధివిధానాలపై నియమించిన నాలుగు నియోజక హోం ఓటింగ్ బృందాలతో ఏర్పాటు చేసిన సమావేశం లో సాధారణ పరిశీలకులు డాక్టర్ కౌశిగన్, బాలకిషన్ ముండా, ఆదనవు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయం కల్పించిందని తెలిపారు. జిల్లాలో సూర్యాపేటకు 5, కోదాడ 10, తుంగతుర్తి 7, హుజూర్ నగర్ 13 మొత్తం 35 బృందాలను నియమించామని అన్నారు. అన్ని నియోజక వర్గాలలో ఈ బృందాలు రిటర్నింగ్ అధికారుల సమక్షంలో పని చేయడం జరుగుతుందని , ఓటర్ అందరికి ముందస్తుగా బి.ఎల్.ఓ ల ద్వారా అలాగే సెల్ ఫోన్ ద్వారా తప్పక సమాచారం అందించాలని సూచించారు. ఓటరు ఇంటికి మొదటి సారి వెళ్ళినప్పుడు లేకపోతే మరోసారి వెళ్ళవలసి ఉంటుందని అన్నారు. ఓటింగ్ ప్రక్రియ ఎన్నికల నిబంధనలకు లోబడి నిబద్ధతతో ఒక్కొక్క ఓటరును కలసి రహస్యంగా ఓటింగ్ చేపట్టాలని అలాగే వీడియో గ్రాఫీ తప్పక ఉండాలని కమిటీ బృందాలకు వివరించారు. పోలింగ్ కేంద్రాలలో వాస్తవ ఓటింగ్ ఎలా జరుగుతుందో ఓటర్ ఇంటి వద్దకూడా అలాగే చేపట్టాలని సూచించారు. జిల్లాలో 1008 మంది ఓటర్లు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. కమిటీలో పి.ఓ, ఏ.పి.ఓ, వీడియో గ్రాఫర్, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ఏజెంట్ అలాగే బందోబస్తుకు పోలీసులు ఉంటారని తెలిపారు. ఆయా నియోజక వర్గాలలో 23,24 తేదీలలో అందుబాటులో లేని వారు 25 న ఓటింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని , ఓటింగ్ కు భంగం కలిగితే ఆర్.పి. చట్టం ప్రకారం క్రమశిక్షణ చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో భాగంగా కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు డాక్టర్ కౌశిగన్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం 80 సంవత్సరాలు దాటిన వృద్ధులు అలాగే దివ్యాంగులకు కల్పించిన సదుపాయం తప్పక వినియోగించుకోవాలని కమిటీకి పూర్తి స్థాయిలో సహకరించాలని అన్నారు. అదేవిదంగా సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు బాలకిషన్ ముండా మాట్లాడుతూ 12డి ద్వారా అందిన ప్రతి ఓటర్ దరఖాస్తు పరిగణలోకి తీసుకోవడం జరిగిందని ఈసిఐ నిబంధనల ప్రకారం కమిటీలు పూర్తి స్థాయిలో ఓటింగ్ జరిగేలా ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆయా నియోజక వర్గాల తహశీల్దార్లు, కమిటీ బృందాలు , ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## యాగం నిర్వహించిన బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి

- 108 మంది వేద పండితులతో యాగం నిర్వహణ

**సూర్యాపేట విశాలభారతి:** సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూబిఎస్పి పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి జానయ్య యాదవ్, రేణుక దంపతులు లోక కళ్యాణార్థం నవ చండీ సహిత రాజ శ్యామల యాగం ను కుటుంబ సమేతంగా మంగళవారం గాంధీ నగర్ లోని స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. యాగం నిర్వహించేందుకు 108 మంది వేద పండితులు హాజరై శ్రీ రాజశ్యామల మాతంగేశ్వరి అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించారు. వేద మంత్ర ఉచ్చరణ తో పాటు మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా పూజలు నిర్వహించారు. పూజలో భాగంగా గోపూజ, గురు ప్రార్ధన, మహా సంకల్పం, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, ఆచార్యాది రుత్విగ్వరణం, యాగశాల సంస్కారం, సహస్ర మోదక గణపతి హోమం పూజలు చేశారు. అనంతరం ఆదిత్యాది నవగ్రహ హోమం, నవాక్షరీ మూలమంత్ర జప అనుష్ఠానము, త్రైలోక్య మోహన గౌరీ హోమం, చండీ సప్తశతి పారాయణములు, చతుర్వేద పారాయణములు, రుద్ర హోమం, శ్రీ రాజ శ్యామల మాతంగేశ్వరి హోమం, మహా పూర్ణాహుతి, వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదములు చేపట్టారు. పూజా కార్యక్రమాలకు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలు కలిగి ఉండి, నిండు నూరేళ్లు జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గం ప్రస్తుతం పడుతున్న బాధల నుండి విముక్తి పొందాలని కోరినట్లు పేర్కొన్నారు. అనంతరం వేద పండితులకు వస్త్ర దానం చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. పూజా కార్యక్రమాలలో కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, ధరావత్ నీలాబాయి లింగా నాయక్, అన్నేపర్తి రాజేష్, బిఎస్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కార్యకర్త సైకిల్ యాత్ర

**నకిరేకల్ విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ గెలుపుని కోరుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నీలం సంజు ఆదివారం రోజు పెద్దపల్లి నుండి తిరుపతికి సైకిల్ యాత్ర చేపట్టాడు. మంగళవారం రోజు సైకిల్ యాత్ర నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల పట్టణ కేంద్రానికి చేరుకోగా చిట్యాల మండల కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గెలుపుకై సైకిల్ యాత్ర చేస్తున్న సంజుని అభినందిస్తూ సన్మానించారు. సంజు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలనేది నా కోరిక అని అందుకే ఈ సైకిల్ యాత్ర చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్కే ఇబ్రహీం, ఏర్పుల పరమేష్, సల్ల రాజు, ఏర్పుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు

**నడిగూడెం విశాలభారతి:** మండలంలోని చాకిరాల గ్రామానికి చెందినబిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం కోదాడలోని పార్టీ కార్యాలయంలోచాకిరాల మాజీ సర్పంచ్ రాంపల్లి బిక్షమల్లు, మీసాల శ్రీనివాస్, నూకపంగు వెంకటేశ్వర్లు, చిర్ర రమేష్, చెరుకుపల్లి బొందయ్య, రెడ్డి సైదయ్య లతో పాటు 20 కుటుంబాల వారికి ఉత్తమ్ పద్మావతి రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి మండల నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్ చాకిరాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాంపల్లి వెంకటేశ్వర్లు, చేకూరి శివ, గంటెపంగు నరసింహారావు, చేకూరి నాగరాజు, మాతంగి శ్రీను, యాతకుల సునీలు, చేకూరి ఉదయ్ ,మహేష్ ,సత్య అయోధ్య ,తదితరులు పాల్గొన్నారు.



## దళితులను ఉన్నత స్థాయిలో చూడాలనుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్



**భువనగిరి విశాల భారతి:** భువనగిరి పట్టణంలోని ఎకె ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన దళిత ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న భువనగిరి నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలోన్ పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ. గత పాలకులు దళితుల పై చిన్న చూపే చూశారని దళితుల అభ్యున్నతికి ఎన్నడూ కుడా ఏపథకం తీసుకురాలేదని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చ్చేసుకున్నాకే ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను అక్కున చేర్చుకొని ఎన్నో పథకాలను పెట్టి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్నా నాయకుడని దళితులు ఉన్నత స్థాయిలో ఎదగాలనే ఆలోచనతో దళితులు ఎవ్వరూ అడగక ముందే దళితబంధు అనే ఒక గొప్ప పథకానికి నాంది పలికి దళిత కుటుంబాల బాగుకోసం 10 లక్షల రూపాయలు అందిస్తున్న గొప్ప నాయకుడు మన కేసీఆర్ సార్ అని అన్నారు. మంగళవారం కూడా దళితులను అదుకోని ఈ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎన్నికల ముందు దళితుల ఓట్ల కోసం నీచ రాజకీయాలు చేస్తున్నారని భువనగిరి నియోజకవర్గంలో 110 కోట్లు మంజూరైనాయని ఇంకా అవి సరిపోవనే ఉద్దేశం తో క్షేత్రస్థాయిలో నిధుల మంజూరు కోసం సీఎం ని అడిగి తీసుకువచ్చి అందరికి న్యాయం చేద్దామని అన్నారు. ఎన్నికల సమయం వల్ల కోడ్ వర్తిస్తున్నందున ఎవ్వరికీ ఇవ్వలేదని ఎన్నికల తరువాత అర్హులైన ప్రతీ ఒక్క దళితునికి దళిత బంధు అందించే బాధ్యత తన పై ఉందన్నారు. ప్రతి పక్షాల మాయమాటలు విని ఆగం కావొద్దని కారు గుర్తుపై ఓటు వేసి మళ్ళీ కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేసుకొని ఇంకా ముందుకెళదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో. మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు వంగపల్లి శీను జడ్పిటిసి బీరు మల్లయ్య, జనగాం పాండు జడల అమరేందర్ గౌడ్ ఎడ్ల రాజేందర్ రెడ్డి 80 ఆంజనేయులు చింతల కృష్ణయ్య కంచి మల్లయ్య నాగారం ఆంజనేయులు, కుశంగల్ రాజు, జాంగిర్, ఆంబోతుల కిరణ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
బుధవారం, 22.11. 2023
హైదరాబాద్




## అత్యధిక మెజారిటీ సాధించడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యం

**నడిగూడెం విశాలభారతి:**కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆదిమల్ల సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ 6 గ్యారెంటీ లపై గడపగడపకు ప్రచారం చేసిన అనంతరం పార్టీ ఎన్నికల కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోదాడలో ఉత్తం పద్మావతిని గెలిపించేందుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండు మహేందర్ యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుగూరి నాగరాజు , ఉపాధ్యక్షులు కాసాని శివకృష్ణ ఈ నెల మండవ నరసయ్య , బానాల సతీష్, మేకపోతుల మహిశ్ ,సందీప్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దొరల పాలనకు చరమగీతం పాడాలి

■ ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలి శర్మ



**తొర్రూరువిశాల భారతి:**యువత బలిదానాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణలో నియంత పాలన కొనసాగుతుందని, ఈ ఎన్నికల్లో ఆ పాలనకు చరమగీతం పాడాలని ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలి శర్మ అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లతో కలిసి డాలి శర్మ మాట్లాడారు. ఈ సందర్భంగా డాలి శర్మ మాట్లాడుతూ.రాష్ట్రంలోని అన్ని స్కామ్ లలో కేసీఆర్ ఫ్యామిలీ ఉందన్నారు. ఇంటింటికి లిక్కర్ స్కీమ్ అన్నట్లు కవిత లిక్కర్ వ్యాపారం చేస్తుందన్నారు. తెలంగాణలో 35 వేల మంది మహిళలు మిస్సింగ్ అయినా ఏ ఒక్క పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు కాలేదన్నారు. బీజేపీ గ్యాస్ ధర అడ్డగోలుగా పెంచిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూపాయలకు సిలిండర్ ఇస్తుందన్నారు.తెలంగాణ ఏర్పాటు చేస్తామని కరీంనగర్ సభలో సోనియా గాంధీ చెప్పిన మాట నిలబెట్టుకొని రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. సోనియా ఇచ్చిన తెలంగాణలో బాగుపడ్డది కేసీఆర్, వారి కుటుంబం మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని చెదలు పట్టినట్టు పట్టి, మొత్తం కేసీఆర్ కుటుంబం దోచుకుందని విమర్శించారు. యువకుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రం నియంత పాలనలోకి చేరి, ప్రమాదపు టంచుల్లో ఉందన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళలపై దౌర్జన్యాలు జరుగుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అధికారం కోసం బీఆర్ఎస్ ఎంతకైనా తెగిస్తుందన్నారు.తెలంగాణా ఏర్పాటు విషయంలో మాట నిలబెట్టుకున్నట్లే, ఇప్పుడు కాంగ్రెస్ గ్యారంటీలన్నింటినీ నిలబెట్టుకుంటుందని డాలీ శర్మ అన్నారు. మాహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలను తక్షణమే అమలు చేస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిలు మాట్లాడుతూ.పాలకుర్తిలో కాంగ్రెస్ గాలి వీస్తోందని, గెలవాలని పాలకుర్తి ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు. పాలకుర్తి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఎర్రబెల్లిని పర్వతగిరికి పంపించడం ఖాయమన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అబ్జర్వర్ రవీంద్ర దాల్వి, మహారాష్ట్ర ఎమ్మెల్సీ రాజేష్ రాథోడ్, ధరమ్ సింగ్, పార్లమెంటరీ ఇంచార్జి శోభారాణి, అనిల్ కుమార్, నాయకులు ముత్తినేని సోమేశ్వరరావు, కాకిరాల హరిప్రసాద్, ఎన్. ప్రవీణ్ రావు పెదగాని సోమయ్య, ఎర్రబెల్లి రాఘవరావు, సుంచు సంతోష్, సురేష్ నాయక్, అడ్డూరి రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.



## పొదెం వీరయ్య విజయమే మా లక్ష్యం

**ఇంటి ఇంటికి ఆరు గ్యారెంటీల ప్రచారం చేస్తున్న ముఖ్య కార్యకర్తలు**

**వాజేడు విశాల భారతి:** వాజేడు మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య గారి విజయమే లక్ష్యంగా ముఖ్య కార్యకర్తలు పని చేస్తున్నారు. వివిధ గ్రామాలలో ప్రతి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల గురించి వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య కు మీ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొడ్డే శరత్ నల్లగాస రమేష్ తోట్ల శేఖర్ బొల్లె వెంకటేశ్వర్లు బొల్లె నరేష్ ఓదేలు గడల వేణు లక్ష్మీనారాయణ మల్లికార్జున్ పాల్గొన్నారు.

## గాదరి కిషోర్ కుమార్ కి ఓటేయండి



**నూతనకల్ విశాల భారతి:** గాదరి కిషోర్ కుమార్ సతీమణి గాదరి కమలనూతనకల్ మండల కేంద్రంలోని అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తుంగతుర్తి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్ కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి గాదరి కిశోర్ కుమార్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తుంది తుంగతుర్తిని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేసిన గాదరి కిషోర్ కుమార్ ని గెలిపించాలని మూడోసారి కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేసి తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హాకీ పోటీల్లో ప్రతిభ చూపిన కృష్ణవేణి విద్యార్థి

■ జిల్లాస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

**చిట్యాల విశాల భారతి:** జిల్లా స్థాయి హాకీ పోటీలకు క్రీడాకారుల ఎంపికలో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియం లో సోమవారం జరిగినటువంటి హాకీ పోటీల్లో చిట్యాల పట్టణం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కి చెందిన ఓర్సు జనార్ధన్ ఎంపిక కావడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ ప్రిన్సిపాల్ యాదగిరి, పిఇటి హుస్సేన్, ఉపాధ్యాయులు అభినందించారు. డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని మున్ముందు కూడా పాఠశాల నుండి జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయ్యేలా విద్యార్థుల ను సన్నద్ధం చేస్తామని తెలిపారు.



## కాంగ్రెస్ లో చేరిన రజక సంఘం నాయకులు

**పాలకుర్తి విశాల భారతి:** పాలకుర్తి మండలానికి చెందిన రజక సంఘం నేతలు మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రజకుల అభివృద్ధికి పాటు పడుతుందని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలచిన వెంటనే రజకుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం రాగానే ఆరు గ్యారెంటీలతో పాటు మిగతా హామీలను నెరవేరుస్తామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి అభివృద్ధి వైపు తీసుకెళ్తుందని అన్నారు. ఈ ఎన్నికల తర్వాత ఎర్రబెల్లి దయాకర్ రావు పర్వతగిరికి పోవడం తథ్యం అన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ సీనియర్ నేత ఎర్రబెల్లి రాఘవరావు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సంబరాలు

**వాజేడు విశాల భారతి:** వాజేడు మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు పేరూరు గ్రామపంచాయతీలో ఓడ బలజి సంఘం మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జెండాను ఎగరవేసి సంబరాలు చేసుకున్నారు గ్రామ అధ్యక్షుడు ఎర్రవుల శ్రీరాములు కొబ్బరికాయ కొట్టి జెండా ఎగిరేశారు ఓడ బాలాజీ సంఘం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో బుల్లె ఆదినారాయణ కుంట నరసింహారావు తోనూరు చంటి ఆదినారాయణ సంతోష్ గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.



## గడప గడపకు బిఆర్ ఎస్ మేనిఫెస్టో

■ గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్ గౌడ్

**మోతె విశాల భారతి:**బి అర్ యస్ పార్టీ మేనిఫెస్టో ను గడప గడపకు చేర్చి మరొక సారి కోదాడ ఎమ్మెల్యే గా మల్లయ్య యాదవ్ గెలిపించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు మంగళ వారం మండల పరిధిలోని రాఘవ పురం స్టేజి వద్ద జరిగిన ఎన్నకల ప్రచారం లో బాగంగా ఆయన మాట్లాడుతూ బి అర్ యస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరికీ అందాయని మరొక సారి బి అర్ యస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే దళిత బంద్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు నాలుగు వందలకు గ్యాసు సిలెండర్ ఇవ్వటం జరిగిందని రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఐదు లక్షల భీమా సౌకర్యం కలదని చెప్పారు. ఈ కార్యక్రమం లో యం పి టి సి మద్ది మధుసూధన్ రెడ్డి మాజీ సర్పంచ్ మూడు కృష్ణ దుర్గయ్య రాములు కిరణ్ గౌడ్ సరిత కమలాకర్ నాగరాజు తాటికొండ రామ్ రెడ్డి శకునం బట్ల సోమేశ్వర రావు ఎల్లయ్య శ్రీనివాస్ లింగయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో వలసల పర్వం

■ 24వ వార్డులో ఖాళీ అయిన బీఆర్ఎస్ పార్టీ
■ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం
■ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**కోదాడ విశాల భారతి:**కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కోదాడ మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్ రావు, ఉత్తమ్ పద్మావతి రెడ్డి లు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని వాసవి భవన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి కర్ర శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కందరబోయిన వీరస్వామి, మాజీ కౌన్సిలర్ కందరబోయిన నాగమణి, వేలాద్రి లు వేనేపల్లి చందర్ రావు, ఉత్తమ్ పద్మావతిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితో పాటు 24వ వార్డులో ముఖ్యులంతా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ వార్డులో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలను 100 రోజుల్లో తప్పక అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్ మైస రమేష్, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, ముత్తవరపు పాండురంగారావు, అల్తాఫ్ హుస్సేన్, సామినేని ప్రమీల, అంబటి కొండ, గురుమూర్తి, అంబటికర్ర వెంకటేష్, గరనే కోటేశ్వరరావు, గారినే శ్రీధర్, కందర బోయిన వెంకటేశ్వర్లు, ఖమ్మం రమేష్, సింగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్లం వెంకట్రావు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**భద్రాచలం విశాల భారతి:** తెలంగాణ గడ్డపై బిఆర్ఎస్ గులాబీ జెండా ఎగరటం కెసిఆర్ సీఎం కావడం ఖాయమని బి ఆర్ ఎస్ నాయకులు రమేష్ గౌడ్ అన్నారుతెలంగాణ ప్రాంతంలో రైతులకు నీళ్లు అందించిన ఘనత కేసీఆర్ దేనని అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజల నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని చావుకు తెగించి తెలంగాణ తెచ్చుకున్న మహోన్నతమైన నాయకుడు కేసీఆర్ అని ఆయన అన్నారు ఆనాడు తెలంగాణ ప్రాంతం మొత్తం బీడు పాడిన భూములతో రైతుల ఘోష చెప్పలేని విధంగా ఉండేదని కాంగ్రెస్ హయాంలో ప్రజాక్షేమాన్ని మరిచి అనేక ఇబ్బందులు పెట్టారని అప్పుల తెలంగాణగా మార్చారనిప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కేసీఆర్ నీ ప్రజలు ఆశీర్వదించి ముఖ్యమంత్రి చేశారని ప్రజల పక్షాన అనేక పథకాలు పెట్టి ప్రజలను ఆదుకున్నారని ఆయన అన్నారు . భద్రాచలానికి కూడా కరకట్ట నిర్మాణం చేపడతామని ఈ ప్రాంతం వరద బాధనుండి కాపాడే ది ఒక్క వెంకటరావు తో సాధ్య పడుతుందని ఆయన అన్నారు. భద్రాచలం రాములోరి పరిసర ప్రాంతాన్ని మొత్తం అభివృద్ధి పరుస్తారని కేటీఆర్ మాట ఇచ్చారని ఆయన అన్నారు. పేదల మనిషి మానవత్వం కలిగిన బడుగు జీవుల ఆశాజ్యోతి డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ ప్రాంతానికి అవసరం అయినా నిధులను తీసుకొచ్చే దాంట్లో ముందు ఉంటాడని కారు గుర్తుకు ఓటు వేసి తెల్లం వెంకట్రావును అసెంబ్లీకి పంపాలని ఆయన ప్రజలను కోరారు.



## హమాలీ కార్మికులకు భరోసా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు విశాల భారతి;**పట్టణం కేంద్రంలోని పనిచేస్తున్న హమాలీలను ఏఐటీయూసీ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా రోడ్డు మీద పనిచేసే కార్మికులకు అదే విధంగా బండ కార్మికులకు ,సివిల్ సప్లై కార్మికులకు దాదాపు 150 కుటుంబాల కార్మికులను కలుసుకొని, 30వ తేదీన జరగబోయే శాసనసభ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి యశస్వినీ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేయవలసిందిగా కోరారు.అలాగే మీ సమస్యలు ఏమి ఉన్నా నేను ఎన్నికల తర్వాత తప్పక పరిష్కరిస్తామని అదేవిధంగా మీకు మధ్యాహ్నం,సాయంత్రం మీరు విశ్రాంతి తీసుకోవడానికి కోసం ఒక వెయిటింగ్ హాల్ నిర్మించి మీకు ఇస్తానని హామీ ఇచ్చారు. హర్షాతిరేకాలు హమాలీలు వెలుగుచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ బందు మహేందర్,ఏఐటీయూసీ నాయకులు మంగళంపల్లి మల్లయ్య,రోడ్డు మీద కార్మికుల నాయకులు వీరన్న, అదేవిధంగా సివిల్ సప్లై నాయకులు ప్రభాకర్ ,బండ కార్మిక ఉపాధ్యక్షులు మంగళంపల్లి ఎల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సకల జనుల సౌభాగ్య తెలంగాణ బీజేపీ లక్ష్యం

**బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి**

**తొర్రూర్ విశాల భారతి:**పట్టణంలో కేంద్రం లోని వివిధ వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈసందర్భంగా బీజేపీ తొర్రూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ సకల జనుల సౌభాగ్య తెలంగాణ బీజేపీ లక్ష్యం అని తెలిపారు. బీజేపి మ్యానిఫెస్టో విడుదలైన తర్వాత ప్రజల్లో బీజేపీ పట్ల అపారమైన నమ్మకం,విశ్వాసం పెరిగింది.. అని తెలిపారు.బీసి ముఖ్యమంత్రి,ఎస్సీ వర్గీకరణ వంటి సామాజిక న్యాయ హామీ ల పట్ల ఆయా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది అని తెలిపారు.బీజేపి తోనే సుస్థిర పాలన సాధ్యం అని తెలిపారు.రైతులకు వడ్లకు 3100/మద్దతు ధర, పుట్టిన ప్రతీ ఆడబిడ్డ కు రెండు లక్షల రూపాయలు ఫిక్స్ డ్ డిపాజిట్ వంటి హామీలు మ్యానిఫెస్టో లో పొందుపరచడం తో పాటు ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా,జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా విస్తృత ప్రచారం చేయడం తో బీజేపీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది అని, ఖచ్చితంగా తెలంగాణా లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు.పాలకుర్తి స్థానిక నేత,రైతు బిడ్డ బీజేపీ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి గారిని గెలిపించి స్థానికేతరులైన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తరిమి కొట్టాలని కోరారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్,బూత్ అధ్యక్షులు సంతోష్, సోషల్ మీడియా కన్వీనర్ శివ,కొండ రాజు తదితరులు పాల్గొన్నారు.



## మాయావతి బహిరంగ సభను విజయవంతం చేయండి

**సూర్యాపేట విశాలభారతి:** ఈ నెల 22వ తేదీన బిఎస్పి ఆధ్వర్యంలో సూర్యాపేటలో ఏర్పాటుచేసిన రాజ్యాధికార బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రముఖ న్యాయవాది , బిఎస్పీ నాయకులు బాణాల విజయ్ కుమార్ తెలిపారు .ఈ సందర్భంగా మంగళ వారం సభ వేదిక ప్రాంగణాన్ని వారు పరిశీలించారు. ఈ సభకు సుమారుగా లక్ష మంది హాజరయ్యే అవకాశం ఉందని అందుకు తగిన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు .ఈ సభకు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కుమారి మాయావతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని వారితోపాటు రాష్ట్ర బి ఎస్ పి ఛీఫ్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ తో పాటు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. బిఎస్పీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గెలుపుకు పార్టీ శ్రేణులు బలమైన కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మాంద్ర మల్లయ్య యాదవ్, కిషోర్,బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బుడిగే మల్లేష్ యాదవ్,కుంభం వెంకన్న,బానోతు అమృ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ని గెలిపిద్దాం

- మున్సిపల్ చైర్మన్ వెంకట్ రెడ్డి
- నకిరేకల్ లో వీరేశం గెలుపు ఖాయం
- చిట్యాల లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**చిట్యాల విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీ చైర్మన్ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణం లో ని పలు వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుందని రాష్ట్రంలో ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు చేరాలనేదే కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ లో ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయమన్నారు. కల్వకుంట్ల కుటుంబం మాటలకే పరిమితమైందని సంక్షేమ పథకాల పేరుతో అడ్డగోలుగా హామీలు ఇచ్చి రెండు సార్లు కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం ని గెలిపించుకొని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణాన్ని తీర్చుకుందామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గృహ నిర్మాణంకు 5లక్షల సాయం చేస్తామని 500 కే గ్యాస్ సిలిండర్ తో పాటు గృహలక్ష్మి, పెన్షన్లు, ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ, రెండు లక్షల ఉద్యోగ కల్పన, ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, నాయకులు ఏర్పుల పరమేష్, ఎద్దులపూరి కృష్ణ, జిట్టా చంద్రకాంత్,ఎస్.కె ఇబ్రహీం, బొబ్బల రామ్ రెడ్డి, ఏళ్ల మల్లేష్, కొసనం అశోక్, సాగర్ల గోవర్ధన్, మన్యం సైదులు, కొసనం మహేష్, పాల శివ,సల్ల రాజు,కల్లెం నరసింహ, కుక్కల దిలీప్ టిల్లు,ఎస్కే జావిద్, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్ రావును పాలకుర్తి నుండి తరిమి కొడదాం

యశస్విని రెడ్డి



**తొర్రూరువిశాల భారతి:**వీరనారి చాకలి అయిలమ్మ పుట్టిన గడ్డ ఈ పాలకుర్తి గడ్డ అని,చాకలి అయిలమ్మను స్ఫూర్తిగా తీసుకుని నయా నిజాం కేసీఆర్,దయాకొరు దయాకర్ రావు ను పాలకుర్తి నియోజకవర్గం నుండి తరిమికొట్టాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. తొర్రూరు మండలంలోని మడిపల్లి ,కంఠయపాలెం, సోమవరపు కుంట తండా,హచ్చు తండా, టిక్య తండా, గుడిబండ తండా గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో యశస్విని రెడ్డి పాల్గొన్నారు. యశస్విని రెడ్డిని బతుకమ్మలు కోలాటలు డప్పు చప్పుల తో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీరనారి చాకలి అయిలమ్మ పుట్టిన గడ్డ ఈ పాలకుర్తి గడ్డ.చాకలి అయిలమ్మ ను స్ఫూర్తిగా తీసుకుని గడిల పాలను బద్దలు కొట్టాలని నయా నిజాం కేసీఆర్ ను దగా కొర్ దయాకర్ రావు ను తరిమికొట్టడనికి సిద్దంగా ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే గా తనని గెలిపిస్తే నియోజక వర్గానికి ఇండస్ట్రియల్ తీసుకు వచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పింస్తానని ఎమ్మెల్యే గా గెలిపిస్తే నాకు వచ్చే జీతం కూడా మీ అందరి అభివృద్ధి కోసం ఉపయోగిస్తాం. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని మన పథకాలను చూసి కాపీ కొట్టి 100 రూపాయలు తగ్గించి చేశారని అవి నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి అధిక మెజార్టీతో తనని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి కోమళ్ళ మంజుల, సిపిఐ నాయకులు విశ్వేశ్వరరావు, తొర్రూర్ మాజీ సర్పంచ్లు బాపురెడ్డి, గోపాల్ రెడ్డి, బెస్ట్ సేల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, మహిళ నాయకురాలు మాలోతు సునీత,నాయకులు సోమిరెడ్డి, మొకాటి వెంకన్న, బానోత్ సాగర్, రామ్ లాల్, వీరన్న, శంకర్ నాయక్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

బాల్కొండ, విశాల భారతి: బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, మాజీ ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కైరి లక్ష్మీ భూమా గౌడ్ పెద్ద కుమారుడు కైరి సాగర్ గౌడ్ ఆధ్వర్యంలో 50 మంది నాయకులు, యువకులు బీఆర్ఎస్ పార్టీ నుండి బాల్కొండ కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకీ చేరారు. వారికి సునీల్ కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సునీల్ కుమార్ మానవతా దృక్పథంతో నియోజకవర్గంలో ప్రజలకు నిరంతరం ఎంతో సేవ,సహాయ కార్యక్రమాలు చేస్తు నడంతో వారి నాయకత్వానికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని చేరినా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచిన్,వినిల్,రమేష్, సునీల్ తో పాటు యువకులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

స్వరాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు

**మిర్యాలగూడ విశాలభారతి:** గడచిన పదేళ్లలో సీఎం కేసీఆర్ రైతు సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించారని న్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని మిర్యాలగూడ బీఆర్ ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. మంగళవారం మాడుగుల పల్లి మండలం కుక్కడం, చింతగూడెం, గండ్రవానిగూడెం, ఇసుక బాయ్ గూడెం, తోపుచర్ల, భీమనపల్లి, పుచ్చకాయల గూడెం ఇతర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టిన అనంతరం ... చెరువులను పునరుద్ధరించి భూగర్భ జలాలను పెంచిందన్నారు. అనంతరం పంటల సాగు కు రైతుబంధు, 24 గంటల కరెంటు, రైతు భీమా వంటి స్కీం లను అమలు చేసిందన్నారు. స్వరాష్ట్రంలో అన్ని వర్గాలకు ... మేలు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. మూడవ పర్యాయం సీఎం కేసీఆర్ కు విజయాన్నందిస్తే సౌభాగ్య లక్ష్మీ, అన్నపూర్ణ స్కీం, ఇతర మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలన్నీ అమలవుతాయన్నారు. దామరచర్ల మండల పరిధిలోని యాదాద్రి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్టు అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వేల కోట్ల నిధులతో చెక్ డ్యాముల నిర్మాణం, లిఫ్ట్ ల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధిని కొనసాగించాలంటే తనకు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. అదేవిధంగా దామరచర్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ యువ నేత నల్లమోతు సిద్ధార్థ కారు గుర్తుకు ఓటు వేసి భాస్కర రావును గెలిపించాలని కోరారు. ఎన్ బీఆర్ ఫౌండేషన్ నుంచి నియోజకవర్గంలోని నిరుద్యోగయువతకు, ఆపదలో ఉన్న వారికి అన్ని విధాలుగా అండగా నిలిచిన పార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు, బాబయ్య, కరుణాకర్ రెడ్డి తదితరులున్నారు.



# మంతుల గూడెంలో ఇంటింటి ప్రచారం

**సూర్యాపేట విశాల భారతి:** వచ్చే ఎన్నికల్లో శానంపూడి సైదిరెడ్డి ని అత్యంత మెజార్టీతో గెలిపించుకోవాలని ఈరోజు మఠంపల్లి మండలం బక్క మంతుల గూడెంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య,సైదిరెడ్డి తల్లి సత్యావతమ్మ సారథ్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న జరుగు పోలింగ్ లో సైదిరెడ్డి కారు గుర్తుకి ఓటు వేసి మరోసారి సైదన్నని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని, హుజూర్నగర్ లో ప్రతి చిన్న గ్రామాన్ని, తండాని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన సైదిరెడ్డినీ గెలిపిస్తే మరింతగా అభివృద్ధి చేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ బేత విజయ కుమారి వెంకటరెడ్డి, ఎంపీటీసీ చింతా రెడ్డి నాగిరెడ్డి, పార్టీ అధ్యక్షులు మామిడి శ్రీను, యూత్ అధ్యక్షులు బల్భునూరి పుల్లారెడ్డి, మండల యువ నాయకులు బల్భునూరి నరేందర్ రెడ్డి ఇరిగెల నరేందర్ రెడ్డి, మహిళా నాయకురాలు దవనం పద్మా మరియు పలువురు గ్రామ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# చేవెళ్లలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం

ఓబిసి చేవెళ్ల మండల అధ్యక్షుడు బొబ్బిలి కుమార్ గౌడ్

**చేవెళ్ల, విశాల భారతి:**చేవెళ్ల మండల కేంద్రంలోని మంగళవారం గడప గడప ఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లారం, దుద్దాగు గ్రామాల్లో బిజెపి ఓబిసి చేవెళ్ల మండల అధ్యక్షులు బొబ్బిలి కుమార్ గౌడ్, బూత్ అధ్యక్షుడు గూడెం సత్తయ్య , బిజెపి కార్యకర్తలతో ఇంటింటికి తిరిగి బిజెపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఓబీసీ అధ్యక్షుడు బొబ్బిలి కుమార్ గౌడ్ మాట్లాడుతూ... బిజెపి చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కే.ఎస్.రత్నంను పువ్వు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు చెప్పారు. నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని చెప్పారు. రత్నంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి మండల బూత్ అధ్యక్షుడు గూడెం సత్తయ్య మాట్లాడుతూ... రోజు రోజుకి ప్రజల్లో బిజెపికి మంచి ఆదరణ పెరుగుతుందని అన్నారు. బిజెపితోనే పేదలకు రాజకీయ అవకాశాలు అవినీతి రహిత పాలన సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మిర్యాలగూడలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

భాస్కర్ రావు లెక్క కోట్లు సంపాదిస్తానికి రాజకీయాల్లోకి రాలేదు

**మిర్యాలగూడ విశాలభారతి:** మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా నే ఎగురుతుందని మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం దామరచర్ల మండలంలోని బొత్తల పాలెం, కల్లే పల్లి, గాంధీనగర్, తిమ్మాపురం, పుట్టలగడ్డ, శాంతినగర్, నర్సాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎలక్షన్ల టైంలో బెదిరిస్తూ, ప్రలోభ పెడుతూ ఓట్లు వేయించుకొని నిలువు నా ముంచేస్తుంద్రన్నారు. ఆర్థిక సామాజిక ప్రగతి సాధించే దిశగా పాలన చేయకుండా బానిసత్వాన్ని పెంచి పోషిస్తున్నారని మండి పడ్డారు. భాస్కర రావు లెక్క కోట్ల రూపాయలు సంపాదిస్తానికి రాజకీయాల్లోకి రాలేదని ప్రజా సేవకునిగా మీకు భరోసా ఇచ్చేందుకు వచ్చానన్నారు. ఆరు గ్యారంటీ స్కీములను అమలు చేయనున్న హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్ మాట్లాడారు. అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ అభ్యర్థి డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం రాలేదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పటికే లిఫ్ట్ ల పేరిట రెండుసార్లు ఓట్లు వేయించుకున్నాడని లిఫ్టుల రాక పోతే.ఊర్లోకి రానని చెప్పిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డిసెంబర్ 3వ తేదీ అనంతరం ఊర్లోకి రానవసరం లేదన్నారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, వైయస్ఆర్ సీపీ జిల్లా కార్యదర్శి ఇంజం నర్సిరెడ్డి, గాజుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# మంత్రి వేములకు కర్ణాటక ఎమ్మెల్యే సవాల్

**బాల్కొండ, విశాల భారతి:**కర్ణాటకలో అమలు చేస్తున్న కాంగ్రెస్ గ్యారెంటీలపై ఓపెన్ ఛాలెంజ్ కి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సిద్ధమా అని కర్ణాటక చిక్ బల్లాపూర్ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ సవాల్ విసిరారు. మంగళవారం ఆయన మోర్తాడ్ ప్రజా నిలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటక ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ మాట్లాడుతూ బుధవారం వేల్పూర్ చౌరస్తాకు 12 గంటలకి వస్తా, బాల్కొండ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి మీరు కూడా రండి కర్ణాటక గ్యారెంటీలపై చర్చిదం అని అన్నారు. కార్లో వెళ్దామా,విమానంలో వెళ్దామా ఖర్చు అంత నాదే,మీ భద్రత కూడా నా బాధ్యతే,మీ కార్యకర్తలను తీసుకొని వెళ్దాం అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల బలిదానాలుపై తెలంగాణ వస్తే ఆ కుటుంబంలో ఎందరికి ఎమ్మెల్యే టికెట్, పదవులు ఇచ్చారో తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్, వేణు యాదవ్, బాల్కొండ నియోజకవర్గం మండలాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరికల జోరు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కుంభం, మోత్కుపల్లి నర్సింహులు

**భువనగిరి విశాల భారతి:**పోచంపల్లి మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామ వార్డు మెంబర్ కే. విష్ణు వర్ధన్ రెడ్డి, బొక్కా రామకృష్ణ, ప్రశాంత్ రెడ్డి, మైపాల్ రెడ్డి, లింగస్వామి, రామాచారి లుభువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.భువనగిరి మండలంలోని వడాయిగూడెం గ్రామ వార్డు మెంబర్ పబ్బాల మాధవి సంజీవ, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బబ్బురి సురేష్‌గౌడ్ లు మంగళవారం భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామ యువకులు 30 మంది ఈరోజు భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ వస్తే మాట మీద నిలబడదు

తెలంగాణ ఇచ్చి వెనక్కి తీసుకోవడమే నిదర్శనం



**బాల్కొండ,విశాలభారతి:** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వారు మాట మీద నిలబడే రకం కాదని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి, బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను ఇచ్చి వెనక్కి తీసుకున్న ఆ పార్టీ గత చరిత్రే దీనికి నిదర్శనమని గుర్తు చేశారు. బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలంలోని కోనాపూర్, కేసీ తాండా, కోనా సముందర్ లలో ఆయన ఎంపీ సురేశ్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రాన్ని ఇస్తున్నట్లు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ 24 గంటల్లోపే యూ టర్న్ తీసుకోవడంతో ఎందరో ఉద్యమకారులు అమరుల య్యారన్నారు. ఆలోచించి ఓటు వేస్తేనే రాజకీయాలకు విలువ ఉంటుందన్నారు. గల్ఫ్‌కు వెళ్లిన వారు అక్కడ పని దొరికితే ఉన్నట్టు లేదంటే తిరిగిరావడమే లాంటి పరిస్తితులను గమనించి ఇక మీదట గల్ఫ్‌కు వెళ్లిన వారి పేర్లు రేషన్‌కార్డుల్లోంచి తొలగించే నిబంధనను ఎత్తివేసే ఆలోచన చేస్తున్నామన్నారు. రెండు గ్రామాల్లో ప్రజలు కోరిన పలు సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన ఎంత పెద్ద పని అయినా సరే చేసే పెట్టే సత్తా ప్రశాంత్ రెడ్డికి ఉందన్నారు. తెలంగాణ సరిహద్దుల్లో సైనికుడిగా ఉన్న కేసీయారే శ్రీరామ రక్ష అని అన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గణేష్ ఎన్నిక

**నల్లగొండ విశాల భారతి:** బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన కూనూరు గణేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అదేవిధంగా నకిరేకల్ నియోజకవర్గ బీసీ యువజన విభాగం జనరల్ సెక్రెటరీగా గోలి సాయిరాం, విద్యార్థి విభాగం జనరల్ సెక్రెటరీగా చిన్నం సాయి చిట్యాల మండలం బిసి సంఘం యువజన విభాగం జనరల్ సెక్రెటరీ గా గోలి సాయికిరణ్ నియమిస్తూ నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరూరి పవన్ కుమార్ కూరాకుల బాలు అంతటి ఆది ప్రకాష్ అంతటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను గెలిపించాలి

ఆర్య క్షత్రియ సంఘం అధ్యక్షులు దోకిడి తిరుపతి

**సైదాపూర్, విశాల భారతి:**తెలంగాణలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు ఆర్య క్షత్రియ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు దోకిడి తిరుపతి. ఇంటింటికి ప్రచారంలో ఆయన మాట్లాడుతూ సతీష్ కుమార్ నిజాయితీగల శాసనసభ్యుడు అని కొనియాడారు. ఆ రోజుల్లో గులాబీ జెండాకు ఉత్తర తెలంగాణలో అడ్డా అంటే మాకు కాపిటల్ లక్ష్మీ కాంతరావు కొన్ని వందలసార్లు ఉద్యమంలో అన్నం పెట్టి ఆతిథ్యం ఇచ్చినటువంటి గొప్ప ఇల్లు మా సతీష్ అన్నదన్నారు. హుస్నాబాద్ లో కూడా మూడోసారి సతీష్ కుమార్ ని గెలిపించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ కౌడగాని మోహన్ రావు, మోకిడి తిరుపతి, తిపిరిశెట్టి మహేష్, చల్లూరి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీవారి ఎదురుకోలు

**బాల్కొండ, విశాల భారతి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలంలోని లింబాద్రి గుట్టపై మంగళవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఎదురుకోలు వైభవంగా జరిగింది. నేడు శ్రీవారి కల్యాణం వేడుకలలో భాగంగా ఎదురుకోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గర్భాలయం నుండి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో మేళ తాళాల మధ్య శ్రీవారి కోనేటి రాముని విధులకు తీసుకువచ్చారు. అనంతరం శ్రీవారిని పుష్పాలంకృతులైన అశ్వవాహనంపై ఉరేగించారు. నేడు(బుధవారం)స్వామివారి కల్యాణం నిర్వహించనున్నారు. అందుకోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

# నియోజకవర్గ అభివృద్ధికై బిఆర్ఎస్ కు ఓటేయండి - ఎమ్మెల్యే చిరుమర్తి

- సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్ గెలవాలి
- ఎమ్మెల్యే కార్యక్రమానికి పత్రికా విలేకరులకు సమాచారం లేదు.?
- తూతూ మంత్రంగా సమాచారం అందిస్తున్న బిఆర్ఎస్ నాయకులు.?



**చిట్యాల,విశాలభారతి:** నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికై బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం లోని ఉరుమడ్ల గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాలని విపక్షాలు అధికారం లోకి వస్తే సంక్షేమ పథకాల ఊసే ఉండదని అన్నారు. మంత్రి జగదీశ్ రెడ్డి సారథ్యంలో నకిరేకల్ నియోజకవర్గంనీ ఘనంగా అభివృద్ధి చేశామని మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. కొసమెరుపు ఏంటంటే ఎమ్మెల్యే కార్యక్రమానికి పత్రిక విలేకరులకు సమాచారం లేదు.? ఎవరికైనా సమాచారం ఇచ్చారా ఇవ్వలేదా అంటే ఎవరి దగ్గర సమాధానం లేదు. ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న వేళ బిఆర్ఎస్ నాయకుల తీరు విమర్శలకు తావిస్తోంది.?చూడాలి మరి ఎమ్మెల్యే ఇకనైనా కల్పించుకుని పొరపాట్లు జరగకుండా చూసుకుంటారో లేదో.? ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ బండా నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ గుత్తా అమిత్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ కోలన్ సునీత వెంకటేష్ గౌడ్, జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి పెద్ద బోయిన సత్తయ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఆవుల ఐలయ్య, కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఖేడ్ టౌన్ లో బిఆర్ఎస్ ప్రచారంలో మున్సిపల్ చైర్మన్

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ మున్సిపల్ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డిను గెలిపించాలంటూ ఇంటింటికి, షాప్ షాప్ తిరుగుతూ కాలనీలలో ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పరశురాం, కొమ్ము శేఖర్ ,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో కసిరెడ్డి గెలుపు ఖాయం

**మాడుగుల, విశాల భారతి:** రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కెసిఆర్ నిరంకుశ పాలనలో ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రజలకి అవగాహన కల్పిస్తూ అభ్యర్తిచారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో.. ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల లోగా రాష్ట్ర మొత్తం అమలు పరుస్తోందనీ ఈసారి కల్వకుర్తిలో కసిరెడ్డి నారాయణ రెడ్డి గెలుపు దిశగా కార్యకర్తలు పనిచేస్తున్నారని మాడుగుల మండలములోని బూత్ 231లో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఇంటికి వివరంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రుణమాఫీ

**బాల్కొండ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్**

**బాల్కొండ, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని బాల్కొండ కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. కమ్మర్ పల్లి మండల కేంద్రం,ఉప్లూర్, నాగాపుర్,ఆర్ఆర్ నగర్ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ మంత్రి ప్రశాంత్ రెడ్డి బాల్కొండ ప్రజలను నిలువు దోపిడీ చేశారని, ఒకే కాంటాక్టర్ ను పెట్టుకొని కోట్ల రూపాయలు సంపాదించారని అన్నారు. ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అహంకారాన్ని అంతమొందించి ప్రేమను



గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సతీష్ కుమార్ గెలుపు కోసం మహిళల ప్రత్యేక పూజలు

**సంక్షేమ పథకాలను గడపగడపకు ప్రచారం చేసిన మహిళలు**

**చిగురుమామిడి, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో మంగళవారం కెసిఆర్, సతీష్ బాబు గెలుపు కోసం బిఆర్ఎస్ మహిళ విభాగం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేసుకొంటూ రామంచ గ్రామ దేవత శ్రీ పోచమ్మ సన్నిధిలో అర్చన అభిషేకాలతో అమ్మ వారిని వేడుకుంటూ మూడోసారి మరలా గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామంచ బిఆర్ఎస్ గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు సిద్దెంకి సారవ్వ, జిల్లా నాయకురాలు సాద శ్రీలత,బోయిని రేణుక,సిద్దెంకి భాగ్య,మంద లక్ష్మి, మంద శివాని, కొయ్యడ లక్ష్మి, పైసా శ్రీవాణి, సిద్దెంకి సగున, సిద్దెంకి శంకరవ్వ, పైసా లక్ష్మి, సిద్దెంకి కొమురవ్వ, దొబ్బల ఎల్లవ్వ, గుత్తికొండ సుజాత, సిద్దెంకి అంజవ్వ, మంద మూతవ్వ, పైసా సరవ్వ, ములుపాల రేఖ, పైసా జయవ్వ, అంజలి, సిద్దెంకి ఆదిమల్లవ్వ తదితరులు పాలుగోన్నారు.



## పెన్షన్లు తీసివేసే అధికారం ఎవ్వరికి లేదు

**బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ**

**బాల్కొండ, విశాల భారతి:** పెన్షన్లు తీసివేసే అధికారం ఎవ్వరికి లేదు, ప్రజలంత ధైర్యంగా ఉండాలని బాల్కొండ బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వేల్పూర్ మండలం మోతె, భీమ్‌గల్ మండలం సికింద్రాపూర్ గ్రామాలలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటు వెయ్యకపోతే పెన్షన్లు తీసివేస్తామని మహిళలను భయందోళనకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజలందరూ ధైర్యంగా ఉండాలని బాల్కొండలో బిజెపి గెలిచిన వెంటనే మొట్టమొదలు అర్హులందరికీ పెన్షన్లు వర్తింపజెస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్గట్ల మండలం తొర్తి గ్రామానికి చెందిన సుమారు 200 మంది మహిళలు, నాగేంద్ర నగర్ గ్రామానికి చెందిన పలువురు మహిళలు,భీమ్‌గల్ మండలం మెండోరా గ్రామానికి చెందిన పలువురు నాయకులు, మహిళలు ,సంతోష్ నగర్ తండాకు చెందిన బీఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు, యువకులు,బాల్కొండ మండల కేంద్రానికి చెందిన వార్డ్ మెంబెర్ అశోక్,నవయువ సేవా సమితి సభ్యులు,కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు అన్నపూర్ణమ్మ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్,జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,మండల అధ్యక్షుడు ఏలేటి రమేష్ రెడ్డి,ములిగే మహిపాల్,దోళ్ళ రమేష్, గంగారెడ్డి, నర్సారెడ్డి,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఖేడ్ టౌన్ లో ఇంటింటికి ప్రచారం చేసిన సంగప్ప

**నారాయణఖేడ్, విశాల భారతి:** బిజెపి అభ్యర్థి జెనవాడే సంగప్ప నారాయణఖేడ్ పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ బిజెపికి ఓటు వేయాలని ప్రచారమ్ నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా మహిళలు కాలనీ సమస్యలు సంగప్పకు వివరించారు. గెలిచిన వెంటనే తమ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో శంకరంపేట్ మండల అధ్యక్షుడు కోణం విఠాల్, నారాయణఖేడ్ టౌన్ ప్రెసిడెంట్ ప్రతి రామకృష్ణ బీజేవైఎం సాయిరాం , కర్యకర్తలు పాల్గొన్నారు.



## అన్ని వర్గాలకు న్యాయం కాంగ్రెస్ తోనే

- ఓటు వజ్రాయుధంతో సమానం
- కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించండి

**ఆర్మూర్, విశాల భారతి:** గ్రామ గ్రామాన గతంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనని, అన్ని వర్గాలకు సమన్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని ఆర్మూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పాలనలో ఉద్యోగం ఉపాధి లేక ఎంతోమంది యువత ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు వజ్రాయుధంతో సమానమని, ఓటును సరైన విధంగా ఉపయోగిస్తూ అరాచక పాలనను అంతమొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కోల వెంకటేష్, నాయకులు దొండి రమణ, ఎస్.కె బబ్లు, అవెజ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు:**
నియోజకవర్గంలోని ఒడ్యాట్ పల్లి అంబేద్కర్ యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో భారి స్థాయిలో చేరారు. వీరందరికీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించి, హస్తం గుర్తుకు ఓటేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని వినయ్ రెడ్డి తెలిపారు.



## ఆచారికి ఒక్క అవకాశం ఇవ్వండి

**మాడుగుల, విశాల భారతి:** మండలంలోని నాగిల్ల గ్రామంలో కల్వకుర్తి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆచారి తరుపున కార్యకర్తలు గడప గడపకు ప్రచారం చేసారు. తన రాజకీయ జీవితంలో పార్టీ మారకుండా ఐదు సార్లు పోటీ చేసి ఓడినా ఏనాడూ సహనం కోల్పోలేదు అని అన్నారు. ఆచారి ప్రతి సారి తన ఓటు శాతం, ప్రజలలో నమ్మకం పెంచుకుంటూ తాను ప్రజల కోసం పోరాటం ఆపలేదని వివరించారు. బిజెపి మేనిఫెస్టోలో బీసీనీ ముఖ్యమంత్రిగా ప్రకటించడం జరిగిందని తమకు రాజ్యాధికారం కావాలో లేక దొరల పాలన కావాలో తేల్చుకోవాలని కోరారు. ఆరో సారి బరిలోకి వచ్చిన ఆచారికి ఈసారి అవకాశం కల్పించాలని కార్యకర్తలు ప్రజలని కోరారు.

## రోడ్ షోలో పాల్గొన్న మంత్రి కేటీఆర్

**ముస్తాబాద్, విశాల భారతి:** సిరిసిల్ల నియోజకవర్గం, ముస్తాబాద్ లో మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అప్పుడు ముస్తాబాద్ ఎలా ఉండేది.. ఇప్పుడు ముస్తాబాద్ ఎలా ఉంది ఆలోచన చేయండని కోరారు. 24 గంటల కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ పాలన కావాలా? లేక 3 గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ పాలన కావాలా? అని ప్రశ్నించారు. ఎలక్షన్ రాగానే వాళ్ళు వీళ్ళు చెప్పేది నమ్మి ఆగం కావద్దని అన్నారు. మనస్ఫూర్తిగా ఆలోచన చేసి ఓటు వేయండని అభ్యర్థించారు.





## జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు సైదాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపిక

**విద్యార్థులను అభినందించిన ఎస్సై జన్ను ఆరోగ్యం**

**సైదాపూర్, విశాల భారతి:** హైదరాబాదులోని సరూర్ నగర్ స్టేడియంలో జరిగే స్విమ్మింగ్ ఫుల్ నందు నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఎల్ అండర్ 19 రాష్ట్రస్థాయి క్రీడల్లో రాకేష్, అనిల్ స్విమ్మింగ్ ఫుల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ ఫర్హాన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఎస్సై జన్ను ఆరోగ్యం మండల విద్యాధికారి కేతిరి వెంకట నరసింహా రెడ్డి, మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ మోయిజ్ , ఫిజికల్ డైరెక్టర్ ఉయ్యాల విష్ణు వర్ధన్ గౌడ్, సి ఆర్ పి బీస రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి గుండు స్వప్న మోహన్ కాంగ్రెస్ లో చేరిక

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం బీబీపేట్ గ్రామ మాజీ జడ్పీటీసీ గుండు స్వప్న మోహన్ ముదిరాజ్ బిఆర్ఎస్ నుండి తన అనుచరులతో 600 మంది వివిధ గ్రామల సీనియర్ నాయకులు తమ అనుచరులు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎంపీ సురేష్ శెట్కార్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లోకి భారీ ఎత్తున్న జాయిన్ అయ్యారు.





## బిఆర్ఎస్ నుండి సంజీవరెడ్డి నగేష్ శెట్కర్ ఆధ్వర్యంలో చేరిక

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ లు BRS పార్టీకి చెందిన సభ్యులు యాదయ్య, కురమా రవి, అవుటి సాయిలు, మాజీ ఉపసర్పంచ్ మైకోటి యాదయ్య, తిమ్మాపూర్ అశోక్, శ్రీకాంత్, కాయరాజు, తిమ్మాపూర్ భూమయ్య, మల్లేష్, అబ్బయ్య, కుర్మ నర్సయ్య మోహన్ వారి ముదిరాజ్ 15 కుటుంబీకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి, నగేష్ శెట్కార్, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో స్థానిక , రమేష్ చౌహాన్ ఎంపీపీ Nkd కాంగ్రెస్ పార్టీ sc సెల్ అధ్యక్షులు సాయిలు, వినోద్ పటేల్, మూఢ సాయిలు పటేల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మందుల సామేలును గెలిపించాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వంగూరి దామోదర్**



**నాగారం,విశాలభారతి:** తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వంగూరి దామోదర్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం వంగూరి దామోదర్ మాట్లాడుతూ తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలును గెలిపించుకోవాలన్నారు. తుంగతుర్తి లో పరాయి పాలనను పారతోలి స్థానికుడైన తెలంగాణ ఉద్యమకారుడైన మందుల సామేలు చేయ గుర్తుపై ఓటు వేసి అసెంబ్లీకి ఉంచాల్సిన బాధ్యత ఉందని తుంగతుర్తి నియోజకవర్గ ఓటర్ల పై ఉందన్నారు.







# అహంకారాన్ని గద్దెదించాలి

- నీతి, నిజాయతీలకు పట్టం కట్టాలి
- కేసీఆర్ రెండు సార్లు సీఎం అయిన రాష్టం బాగుపడలేదు.
- పొంగులేటి శ్రీనివాస్రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** అహంకారాన్ని గద్దె దించి.. నీతి నిజాయతీలకు పట్టం కట్టాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య తరపున మాజీ ఎంపీ పొంగులేటి, మాజీ ఎమ్మెల్సీ బాలసానితో కలిసి ప్రచారం నిర్వహించారు. అవినీతిని.. పదవి అహంకారాన్ని ఓడించి నీతి, నిజాయతీలకు పట్టం కట్టాలని తుమ్మల కోరారు. ఇప్పుడు పరిపాలిస్తున్న అవినీతి పాలనలో ప్రజలంతా అనేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ధర్మానికి, అధర్మానికి.. న్యాయానికి అన్యాయానికి జరిగే పోరాటం ఇదని.. ఇందిరమ్మ రాజ్యానికి, దోపిడీ రాజ్యానికి జరుగుతున్న ఈ కురుక్షేత్రంలో ప్రజా పాలన రావాలని తెలంగాణ ప్రజలందరూ కోరుకుంటున్నారని పొంగులేటి పేర్కొన్నారు. ప్రజలంతా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ.. ప్రస్తుతం ఒకే కుటుంబానికి పరిమితమైందని పొంగులేటి ఆరోపించారు. నిరంకుశ పరిపాలనలో రాష్ట్రం నిర్లక్షానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు పర్యాయాలు కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసినా.. ప్రజల జీవితాలు బాగు పడలేదని విమర్శించారు. తన కుటుంబ స్వార్థం కోసం మూడోసారి సీఎం అవుదామని కలలు కంటున్నారని దుయ్యబట్టారు. ఈ క్రమంలోనే గత ఎన్నికల్లో కాంగ్రెస్లో గెలిచిన 19 మంది ఎమ్మెల్యేల్లో కొందరు అధికార పార్టీలో చేరారని.. రూ.కోట్లు ఇస్తామన్నా వెళ్లకుండా ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉన్న పొదెం వీరయ్యను మరోసారి గెలిపించాలని కోరారు.



# జూలపల్లి గ్రామంలో భారీగా మద్యం పట్టివేత

**ఆమనగల్లు, విశాలభారతి :** తలకొండపల్లి మండలంలోని జూలపల్లి గ్రామంలో రూ.19,30,000 విలువ చేసే మద్యాన్ని పట్టుకున్నట్లు ఎలక్షన్ అడిషనల్ డీసీపీ నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం తలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎఫ్.ఎస్ టి, లోకల్ పోలీసుల సహకారంతో విశ్వాసనీయ సమాచార మేరకు జూలపల్లి గ్రామంలోని జైపాల్ రెడ్డి ఫామ్ హౌస్ పై పోలీసులు దాడి చేసి..1762 లీటర్ల లిక్కర్ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జైపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి యాదయ్య, రాజులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో నాలుగు సమస్యాత్మక గ్రామాలను గుర్తించినట్లు ఈ గ్రామాలలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్లు అదనంగా పోలీస్ సిబ్బందిని రప్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ సిఐ వెంకటేశ్వర్లు, తలకొండపల్లి ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఎఫ్ ఎస్ టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఓటమి భయంతో ఐటి దాడులు

**మందమర్రి టౌన్, విశాల భారతి:** బీఆర్ఎస్ ఓటమి భయంతో చెన్నూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఇంటిపై ఐటి దాడులను చేపిస్తూన్నరని మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బాల్క సుమన్ ఓటమి భయం పట్టుకుని ఏమి చేయాలో తెలియక రెండు రోజులు హైదరాబాదులో ఉండి వివేక్ వెంకటస్వామి గెలుపు ఖాయమని తెలిసి వివేక్ ఇంటిపై ఐటి దాడులు చేయడం సిగ్గుమాలిన చర్య అని, ఇలాంటి దాడులు మానకపోతే తీవ్ర ఆందోళన చేస్తామని మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు కనకం రాజు, చోటేమియా, రాయబారపు కిరణ్, సది, అంజయ్య, బోయిన్ పల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో కాంగ్రెస్ ప్రచార జోరు

- 'గడప గడప'కు ప్రచారం నిర్వహిస్తున్న కేఎల్ఆర్
- తెలంగాణ భవిష్యత్ మారాలంటే కాంగ్రెస్‌రావాలి
- నియోజకవర్గంలో అడుగడుగునా జన నీరాజనం

**రంగారెడ్డి, విశాల భారతి:** మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ ప్రచారం ఊపందుకుంది. 'హస్తం' అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) గడప గడపకు ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో నియోజకవర్గంలోని ప్రజలు జన నీరాజనం పడుతున్నారు. ప్రచారంలో భాగంగా మంగళవారం కందుకూరు మండలం లోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లను, అదేవిధంగా పేదలకు సంక్షేమాన్ని అందించేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని అయన వివరించారు. కొత్త రేషన్ కార్డుల జారీ, కొత్తగా వృద్యాప్య పింఛన్ ల జారీ కూడా కాంగ్రెస్ తోనే సాధ్యం అని చెప్పారు. తెలంగాణ భవిష్యత్ మారాలంటే కాంగ్రెస్ ను గెలించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున్న ప్రజలు పాల్గొన్నారు.





# సాయన్న బిడ్డకు అండగా ఉంటాం

**భారీ మెజారిటీతో గెలిపించండి**

**కంటోన్మెంట్ లో మంత్రి కేటీఆర్ రోడ్ షో**

**విశాలభారతి, కంటోన్మెంట్ :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అన్నానగర్ చౌరస్తా గులాబీజెండాలతో రెపరెపలాడింది. మంత్రి కేటీఆర్ రోడ్ షోకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. సంక్షేమ పథకాల గులాబీజెండాకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి గులాబీ పార్టీకి జై కొట్టారు. ఎటు చూసినా జన సందోహమే కనిపించింది. ఓవైపు వేలాదిమంది గులాబీ సైనికులు మరోవైపు జన ప్రభంజనం పోటెత్తడంతో... జై కేసీఆర్ జై బిఆర్ఎస్ నినాదాలతో అన్నానగర్ చౌరస్తా హోరెత్తింది. కంటోన్మెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు అశేషంగా తరలివచ్చిన జనం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సాయన్న బిడ్డకు అండగా ఉంటామని... ఆమెను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కంటోన్మెంట్ గడ్డపై ఇతర పార్టీలకు స్థానం లేదని.... వన్ అండ్ ఓన్లీ బిఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు.

# ఓటమి భయంతోనే కేటీఆర్ నిరుద్యోగుల జపం

- హాలీవుడ్ నటులను మించిన ఐటీ మంత్రి నటన
- నమ్మిన ఎల్బీనగర్ ప్రజలను నిండా ముంచిన సుధీర్‌రెడ్డి
- పాత మేనిఫెస్టోకే దిక్కు లేదు.. ఇంకా కొత్త స్కీములా?
- మున్సిపల్ ఎన్నికల్లో రిజల్టే ఎమ్మెల్యే ఎన్నికల్లో రిపీట్..
- బీజేపీ ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి

**ఎల్బీనగర్, విశాల భారతి:** ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే తొమ్మిదేండ్లలో గుర్తుకు రాని నిరుద్యోగులు బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలకు ఇప్పుడు గుర్తుకొచ్చారని ఎల్‌బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి మండిపడ్డారు. మంగళవారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో ఎమ్మెల్సీ ఏవీయన్ రెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డితో కలిసి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు హాలీవుడ్ నటులను మించిన స్థాయిలో బీఆర్ఎస్ లీడర్లు విచిత్ర డ్రామాలాడతారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ యువతను నిర్వీర్యం చేసిందన్నారు. ఇనాళ్లూ గుర్తుకు రాని జాబ్ క్యాలెండర్ ఇప్పుడు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని కేసీఆర్ పేర్కొనడం బీఆర్ఎస్ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందనడానికి నిదర్శనమన్నారు. ఎన్నికల ముందు కేటీఆర్ డ్రామాలు తారాస్థాయికి చేరాయన్నారు. ఓటమి భయంతో యూట్యూబ్ ఛానళ్ల కోసం వంటలు చేయడానికి, విదార్థుల వద్దకు వెళ్లి ఫొటో షూట్‌లు చేయడానికి పరిగెడుతున్నారన్నారు. పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలను నట్టేటా ముంచిన కేటీఆర్ నంగనాచి మాటలను నిరుద్యోగులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. 2018 ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలనే నెరవేర్చని కేసీఆర్ ప్రభుత్వం 2023 మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఆచరణకు సాధ్యం కాని అంశాలను మేనిఫెస్టోలో పేర్కొన్న బీఆర్ఎస్ 18 ఏళ్లు నిండిన యువతులకు నెలకు మూడు వేలు ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. 'డబుల్' ఇండ్లు , దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాల సంగతి ఏమైందని ప్రజలు ఓట్ల కోసం వచ్చే బీఆర్ఎస్ లీడర్లను నిలదీయాలని పిలుపునిచ్చారు. గాడిదలకు గడ్డి వేసి ఆవులకు పాలు పిండితే పాలు రావనే సంగతి నియోజకవర్గ ప్రజలకు తెలియడంతోనే ఎల్బీనగర్‌ప్రజలు కేసీఆర్ అభ్యర్థులను గత ఎన్నికల్లో గెలిపించలేదని, ఇప్పుడు గెలిపించడానికి సిద్ధంగా లేరన్నారు. ఉద్యమాలకు చిరునామా అయిన ఎల్బీనగర్ లో కేసీఆర్ పార్టీ ఎప్పుడూ గెలవలేదన్నారు. 2018లో ఎల్‌బీనగర్ ప్రజలు కత్తి ఇవ్వని టీఆర్ఎస్ అభ్యర్థిని..కత్తి ఇచ్చి యుద్ధంలో గెలిపిస్తే, గెలిచిన సుధీర్‌రెడ్డిని అంగట్లో సరుకు మాదిరిగా కొనుక్కుని, ఆ ఇద్దరినీ పక్కన పెట్టుకుని, ఇప్పుడు సుధీర్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలనే కేటీఆర్ మాటలను చూసి ఎల్‌బీనగర్ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. తాము ఏం చేసినా, ఏం చెప్పినా ప్రజలు నమ్ముతారనే భ్రమలో ఉన్న కేటీర్‌కు, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, బీఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్‌లచ్చిరెడ్డి మాట్లాడారు. బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# గాదరి కిషోర్ కుమార్ కి ఓటేయండి

**నూతనకల్ విశాల భారతి:** గాదరి కిషోర్ కుమార్ సతీమణి గాదరి కమలనూతనకల్ మండల కేంద్రంలోని అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తుంగతుర్తి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్ కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి గాదరి కిశోర్ కుమార్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తుంది తుంగతుర్తిని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేసిన గాదరి కిషోర్ కుమార్ ని గెలిపించాలని మూడోసారి కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేసి తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నూతనకల్ మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్న ఆదరించండి

**ముషీరాబాద్,విశాల భారతి:** నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతోనే ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇండిపెండెంట్గా బరిలోకి దిగానని లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రజలు ఓటర్లు ఆదరించి కెమెరా గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ మేరకు ముషీరాబాద్ నియోజకవర్గంలో తన అనుచరులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న పాలకులు పరిపాలించిన పేదల బతుకులు మారడం లేదన్నారు. పేద వర్గాల ప్రజల ఇబ్బందులు దగ్గర్నుండి చూసాను కాబట్టే వారికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఇండిపెండెంట్గా పోటీ చేస్తున్నానని తెలిపారు. భారీ మెజర్టీతో గెలిస్తే ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పోరాడతానని చెప్పారు.

# సుధీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం



- ఆయా డివిజన్లలో కాలనీ వాసుల ప్రతిజ్ఞ
- మరోసారి ఆశీర్వదించాలని సుధీర్‌రెడ్డి విజ్ఞప్తి

**ఎల్బీనగర్, విశాల భారతి:** ఎల్బీనగర్‌ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలోని కాలనీల వాసులు ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పలు డివిజన్లలో పర్యటించారు. ముందుగా.. హయత్ నగర్ డివిజన్ లోని సుభద్ర నగర్ కాలనీవాసుల సమావేశానికి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. సుధీర్ రెడ్డి హయాంలోనే నియోజకవర్గంలో ఎక్కువ అభివృద్ధి జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్ పద్మశాలి సంఘాల సమావేశానికి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవ వల్లే ఎల్బీనగర్ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. అందులో భాగంగా చేనేత కార్మిక సహకార సంఘాల వారికి కూడా ఎన్నో రకాల అభివృద్ధి ఫలాలు సుధీర్ రెడ్డి అందించారన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌ప్రభుత్వం మళ్లీ రావాలంటూ సుధీర్ రెడ్డి అఖండ విజయం సాధించాలని, పద్మశాలీ కుటుంబ సభ్యులందరూ ఏగ్రీవ తీర్మానం చేశారు. వచ్చే ఎన్నికల్లో వారిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చిప్ప ప్రభాకర్, బురుగు తులసీ దాస్, రాపోల్ సుధాకర్, ఉమా శ్రీనివాస్, రమాదేవి, సుధాకర్, చెరుకు స్వామి, రుద్ర యాదగిరి, రుషి, కస్తూరి శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన భోజన మహోత్సవ కార్యక్రమం ఆటోనగర్ డీర్ పార్క్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు.



# మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేసింది కాంగ్రెస్

- ఎంపి ఇమ్రాన్ ప్రతాప్ గర్హి..
- రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.
- భాజపా,బిఆర్ఎస్ తోడు దొంగలే

**సికింద్రాబాద్,విశాలభారతి:** మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట ఇస్తుందని ఏఐ ఐసీసీ మైనార్టీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గర్హి అన్నారు. బౌద్ధ నగర్ డివిజన్ లోని కౌసర్ మజీద్ ప్రాంతంలో రాత్రి మైనార్టీ సోదరుల సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు అనివార్యం అన్నారు. భారాస ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందన్నారు. దేశం కోసం రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 4 వేల కిలోమీటర్లు భారత్ జోడో యాత్ర చేశారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు రేపు దేశ రాజకీయాలను మలుపు తిప్పాలన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆదం కుటుంబానికి మంచి పేరుందన్నారు. ఆదం సంతోష్ కుమార్ గెలుపుకు ప్రతి ఒక్క మైనార్టీ సోదరులు కృషి చేయాలన్నారు. బి ఆర్ ఎస్ బీజేపీ ఒక్కటే అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నిర్వీర్యం చేసినట్లు చెప్పారు. ఈ సభలో కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం సృజన కుమార్, ముస్తక్ మాలిక్, మస్కాటి సాబ్, అబ్బు బాయ్, గులాం, గౌస్, షకీల్ ఖాన్, వహీద్, జమిలాబేగం,స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు మైనార్టీలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# 'సైంధవ్' ఫస్ట్ సింగల్ సాంగ్ లాంచ్

విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్‌మార్క్ చిత్రం 'సైంధవ్' 2024లో విడుదలవుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లలో ఒకటి. వెరీ ట్యాలెంటెడ్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన 'సైంధవ్ టీజర్ కు నేషనల్ వైడ్ గా ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. 'సైంధవ్' ఫస్ట్ సింగిల్ 'రాంగ్ యూసేజ్' ని సిఎంఆర్, విఎన్ఆర్ కాలేజీల్లో నిర్వహించిన ఈవెంట్స్ లో లాంచ్ చేసి మేకర్స్ చాలా గ్రాండ్ గా మ్యూజికల్ జర్నీని స్టార్ట్ చేశారు. సాంగ్ లాంచ్ ఈవెంట్స్ లో భారీగా హాజరైన విద్యార్ధులతో కలసి సందడి చేశారు విక్టరీ వెంకటేష్. రాంగ్ యూసేజ్ పాటకు వేదికపై వెంకటేష్ డ్యాన్స్ చేయడం ప్రేక్షకులని, విద్యార్ధులని అలరించింది. సెన్సేషనల్ కంపోజర్ సంతోష్ నారాయణన్ ఈ పాట కోసం ఎక్స్ ట్రార్డినరీ క్యాచి నెంబర్ కంపోజ్ చేశారు. నకాష్ అజీజ్ తన ఎనర్జిటిక్ వోకల్స్ తో ఆకట్టుకున్నారు. ఆస్కార్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ రాసిన లిరిక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డబ్బు, ప్రేమ, మనుషులు గురించి రాసిన అర్ధవంతమైన సాహిత్యం ఆడియన్స్ ని అలరించింది. ఈ పాటలో వెంకటేష్ మాస్ వైబ్ ప్రేక్షకులని కట్టిపడేసింది. మాస్ డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజ్ చేశారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్ లో వున్నాయి. మొత్తానికి రాంగ్ యూసేజ్ పాట ఇన్స్టంట్ చార్ట్ బస్టర్ గా అలరించింది.

# ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేసేలా సౌండ్ పార్టీ ఉంటుంది



ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం 1గా రూపొందిన చిత్రం సౌండ్ పార్టీ. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. జయ శంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవి పొలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈ చిత్రం సోమవారం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకొని U/A సర్టిఫికేట్ అందుకుంది. వరల్డ్ వైడ్ గా ఈనెల 24న గ్రాండ్ గా థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్స్ లో ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బ్లాక్ బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి.. సౌండ్ పార్టీ సినిమాకు సంబంధించి బిట్ కాయిన్ ను ఆవిష్కరించారు. అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. "బిగ్ బాస్ నుంచి వచ్చినప్పటి నుంచి సన్నీ బాగా కష్టపడుతున్నాడు. మంచి మంచి సినిమాలు చేస్తున్నాడు. ఈ సినిమా సక్సెస్ సాధించి కెరీర్ లో మరింత ముందుకెళ్లాలని కోరుకుంటున్నా. ట్రైలర్ చాలా బాగుంది. ప్రతి పంచ్ కి నవ్వాను. ఈ మధ్యకాలంలో ఇంత హిలేరియస్ గా చూసిన ట్రైలర్ ఇదే.సినిమా సక్సెస్ సాధించి నిర్మాతలు మరింత సౌండ్ పార్టీగా మారాలని టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్" అని చెప్పారు.దర్శకులు వి.యన్. ఆదిత్య, హీరో చైతన్య రావు సినిమా సక్సెస్ సాధించాలని విష్ చేశారు.

# సాగర కన్యగా ఇస్మార్ట్ బ్యూటీ..!

ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ చేసిన తక్కువ సినిమాలతోనే తెలుగులో మంచి ఫాలోయింగ్ ఏర్పరచుకుంది. కన్నడలో వరుస 3 సినిమాలు చేసి ఆ తర్వాత తెలుగు తెరకు పరిచయమైన అమ్మడు ఐదేళ్ల కెరీర్ లో 7 సినిమాలు చేసింది. వాటిలో ఇస్మార్ట్ శంకర్ తప్ప మరో సినిమా ఆమెకు క్రేజ్ తీసుకు రాలేదు. 2021 లో మ్యాస్ట్రో సినిమా చేసిన నభా నటేష్ ఆ తర్వాత ఒక్క ఛాన్స్ కూడా అందుకోలేదు. మధ్యలో ఒక యాక్సిడెంట్ వల్ల ఆడియన్స్ కు దూరంగా ఉన్న అమ్మడు ఫైనల్ గా మళ్లీ తన గ్లామర్ ట్రీట్ తో అలరిస్తుంది. సినిమాలు చేసినా చేయకపోయినా నభా నటేష్ సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ మాత్రం అదరగొట్టేస్తుంది. అమ్మడు చేస్తున్న ఈ ఫోటో షూట్స్ చూసిన ఎవరైనా సరే ఆమె మాయలో పడక తప్పదు. సినిమా ఛాన్స్ లు రావట్లేదా లేక తనే కావాలని చేయట్లేదా అన్నది తెలియదు కానీ ఫోటో షూట్స్ తోనే సరి పెట్టుకుంటుంది నభా నటేష్. ఇక లేటెస్ట్ గా స్కిన్ టైట్ డ్రెస్ తో మరోసారి వావ్ అనిపించేలా చేసింది అమ్మడు. ఒంటికి అంటుకుపోయినట్టుగా వేసుకున్న అమ్మడి డ్రెస్.. పరువాలకు పనిచెబుతూ నభా చేస్తున్న ఈ గ్లామర్ షో ఆమెకు మంచి మైలేజ్ తెచ్చి పెట్టేలా చేస్తుంది. క్రీం కలర్ డ్రెస్ లో సాగర కన్యలా అలా నభా చూసే చూపులకు ఎలాంటి వారైనా సరే డిస్టర్బ్ అవ్వాల్సిందే అని చెప్పొచ్చు. సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ వల్లే 5 మిలియన్స్ దగ్గర దాకా ఫాలోవర్స్ ని ఏర్పరచుకుంది అమ్మడు. ప్రస్తుతం నభా నటేష్ లేటెస్ట్ ఫోటో షూట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అమ్మడు చేస్తున్న ఈ ఫోటో షూట్స్ తోనే ఇంత హంగామా సృష్టిస్తుంటే నభా వరుస సినిమాలు చేస్తే మాత్రం స్టార్ రేంజ్ కి వెళ్లడం పక్కా అని చెప్పొచ్చు. ఇక అమ్మడి సినీ కెరీర్ అంత దూకుడుగా లేకపోయినా ఆమె చేస్తున్న ఫోటో షూట్స్ తోనే నభా గ్రాఫ్ పెరుగుతుంది. కచ్చితంగా కొద్దిగా వెయిట్ చేస్తే మాత్రం నభా నటేష్ కి మంచి అవకాశాలు వస్తాయని చెప్పొచ్చు. అప్పటిదాకా నభా నటేష్ ఫోటో షూట్స్ తోనే ఆమె ఫ్యాన్స్ అడ్జెస్ట్ అవ్వాల్సిందే మరి.



# కొత్తదనంతో కూడిన మాస్ సినిమా ఆదికేశవ



మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, యువ సంచలనం శ్రీలీల జంటగా నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఆదికేశవ'. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ సినిమాతో శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జోజు జార్జ్, అపర్ణా దాస్ ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం నవంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు విలేఖర్లతో ముచ్చటించిన కథానాయకుడు పంజా వైష్ణవ్ తేజ్ చిత్ర విశేషాలను పంచుకున్నారు. రంగ రంగ వైభవంగా చిత్రీకరణ చివరి దశలో ఉన్నప్పుడు నిర్మాత నాగవంశీ గారు ఈ కథ వినమని చెప్పారు. కథ వినగానే నాకు ఎంతగానో నచ్చింది. ఆ తర్వాత కథ ఇంకా ఎన్నో మెరుగులు దిద్దుకుని అద్భుతంగా వచ్చింది. అలాంటి ఉద్దేశం లేదు. కథ నచ్చి చేశాను. నాకు తెలిసినదల్లా కష్టపడి నిజాయితీగా పని చేయడమే.. ఫలితం గురించి ఆలోచించి ఏదీ చేయను. నా మొదటి సినిమా ఉప్పెన కూడా అలాగే చేశాను. నాకు ముందు కథ నచ్చాలి. ఎవరైనా అడిగినా కూడా నేను హీరోని కాదు, నటుడిని అనే చెబుతాను. పవన్ కళ్యాణ్ గారు కూడా నాతో, నటుడు అనిపించుకుంటేనే విభిన్న పాత్రలు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ఇది పూర్తిస్థాయి మాస్ సినిమా అయినప్పటికీ కథలో కొత్తదనం ఉంటుంది. 100 శాతం కష్టపడి పని చేయడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటాను. మొదటి రెండు టేకులకే ఎలా చేయాలి, ఎంత ఎనర్జీ పెట్టాలో అర్థమైపోయింది. మాస్టర్, శ్రీలీల మద్దతుతో పూర్తి న్యాయం చేయగలిగాను.



# బుట్టబొమ్మకి పొడుగు కాళ్లపైనే ఫోకస్

అల వైకుంఠపురములో పాటల్ని ఇంకా అభిమానులు మర్చిపోలేదు. ఇందులో పూజా హెగ్డే పొడుగు కాళ్ల సొగసును వర్ణిస్తూ రాసిన లిరిక్ అభిమానుల హృదయాల్ని ప్రత్యేకంగా స్పర్శించింది. పూజా పొడుగు కాళ్ల అందాన్ని వర్ణిస్తూ తనని ఆరాధించే ఈ గీతం ఎంతో ప్రత్యేకమైనది. ముఖ్యంగా థమన్ ఎన్నడూ లేనిది అద్భుతమైన మ్యూజిక్ తో అలరించడాన్ని ఎవరూ మర్చిపోలేరు. అందుకే ఇప్పుడు ప్రఖ్యాత మ్యాగజైన్ కవర్ పేజీపై పూజా తన పొడుగు కాళ్ల సొగసును ఆవిష్కరించగా, మరోసారి అల వైకుంఠపురములో ఫీట్ ని బుట్టబొమ్మ సొగసును అభిమానులు గుర్తు చేసుకుంటున్నారు. ప్రఖ్యాత ఫిలింఫేర్ మ్యాగజైన్ తాజా కవర్ పేజీ లుక్ అంతర్జాలంలో సునామీలా మారింది. పూజా ఈ లుక్ లో ఎంతో యూనిక్ గా కనిపిస్తోంది. ఫోటోషూట్ల పరంగా ప్రయోగాత్మకంగాను కనిపిస్తోంది. అందుకే ఈ లుక్ ని అభిమానులు ఎంతో ప్రశంసిస్తున్నారు. పొడుగు కాళ్ల సుందరి కాలి అందాన్ని ఎంతో గొప్పగా ఆవిష్కరించారు ఈ ఫోటోషూట్ లో. పూజా గుంటూరు కారంలో అవకాశం చేజార్చుకున్నా కానీ, తదుపరి పలు భారీ టాలీవుడ్ సినిమాల్లో నటించనుందని తాజాగా గుసగుసలు వినిపిస్తున్నాయి. వాటికి సంబంధించిన అధికారిక ప్రకటనలు రావాల్సి ఉంది.



# హాయ్ నాన్న ట్రైలర్

నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్ గా రూపొందిన ఈ చిత్రం ద్వారా శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పాన్ఇండియా స్థాయిలో తెరకెక్కిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, బేబీ కియారా ఖన్నా కీలక పాత్రలో కనిపించనుంది. మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌కి సంబంధించిన అప్‌డేట్‌ని అందించారు. నవంబర్ 24న లాంచ్ చేయనున్నారు. ట్రైలర్ పోస్టర్ లో లీడ్ పెయిర్ నాని, మృణాల్ ఠాకూర్ అద్భుతమైన కెమిస్ట్రీతో ఆకట్టుకున్నారు. టీజర్, పాటలు ప్రామిస్ చేసినట్లుగా హాయ్ నాన్న ఎమోషన్స్ తో కూడిన రోలర్‌కోస్టర్ రైడ్‌గా ఉండబోతోంది. మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల భారీ ఎత్తున నిర్మించిన ఈ చిత్రానికి హేషమ్ అబ్దుల్ వహాబ్ బ్లాక్ బస్టర్ ఆల్బమ్ అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. ఈ చిత్రానికి సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎడిటర్‌గా ప్రవీణ్ ఆంథోని, ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా గా పని చేస్తున్నారు. సతీష్ ఈవీవీ ఎగ్జిక్యూటివ్ నిర్మాత.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.